ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★★

Regd. A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు		
కంటాక్టు	కాలం అం, 15	4-00
(100 అం, 12 నెలలు	,,	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 1 సంచిక: 185 :: సికిందరాబాద్, 7-4-1961 శుక్రవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

NEWS PAPER RECORD
FILE COPY
110072

అధిష్ఠానవర్గం పిలుపుపై బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ ప్రయాణం

రాజీ ఒప్పందంపై అభిప్రాయ భేదాల తొలగింపుకు ప్రయత్నం

ఆర్థిక మంత్రితో చర్చల అనంతరం ప్రధాని నెహ్రూ తగు సలహానిచ్చే సూచన

హైద్రాబాదు, ఏప్రిల్ 6

రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని రెండు వర్గాలమధ్య గతనెలలో కుదిరిన రాజీ ఒప్పందాన్ని అమలు చేసే విషయంలో ఉత్పన్నమైన అభిప్రాయ భేదాలను గురించి చర్చలు జరపడానికిగాను ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం పిలుపుపై నిన్న ఢిల్లీ వెళ్లారు.

గత నెలలో జరిగిన రాజీ చర్చలలో భిన్నవాదుల వర్గానికి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రతినిధిగా వ్యవహరించారు. గతవారం ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఢిల్లీ వెళ్ళినప్పుడు ఒప్పందంప్రకారం నూతన మంత్రులను నియమించడంలో ఉభయ వర్గాలమధ్య పచ్చిన భిన్నాభిప్రాయాలను వివరించినట్టు తెలుస్తున్నది.

ఎదిరివర్గం వాదాన్ని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి ద్వారా విన్న అనంతరం మంత్రుల నియామకం విషయంలో ప్రధాని నెహ్రూ తన నిర్ణయాన్ని తెలియజేయగలరని తెలుస్తున్నది.

'దండి' సత్యాగ్రహ స్మారకచిహ్నం

దండి, ఏప్రిల్ 6

గాంధీజీ దండి ఉప్పు సత్యాగ్రహ యాత్ర ప్రారంభ స్థలమైన మర్రి చెట్టు చుట్టూ ఒక ఎత్తుపాటి అరుగును నిర్మించి, ఆ అరుగురుకు మామూలు సింహద్వారం అమర్చారు,

ఈ స్మారక చిహ్నానికి ప్రధాని నెహ్రూ ఈ ఉదయం ప్రారంభోత్సవం జరిపారు. గాంధీజీ జీవితమే దేశానికి ఒక దివ్య సందేశమని యీ స్మారక చిహ్నాన్ని ప్రారంభిస్తూ శ్రీ నెహ్రూ అన్నారు.

అమెరికాకు చక్కెర ఎగుమతి అవకాశం

పరిశీలనకై పాటిల్ వ్యాయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

అమెరికాకు ఇండియా చక్కెరను ఎగుమతి చేసే అవకాశాలపై చర్చలు జరపడానికి పార్లమెంటు వ్యస్తుత సమావేశాలు ముగిసిన అనంతరం అమెరికా వెళ్ళి చర్చలు జరుపగలనని కేంద్ర ఆహారమంత్రి శ్రీ పాటిల్ నేడు అఖిలభారత ఆహార ధాన్యాల వర్తకుల మహాసభను ప్రారంభించిన సందర్భంలో పవంగిన్నూవెల్లడించారు.

కర్నూలులో చక్కెర ఫ్యాక్టరీ సమస్య

ఆహారమంత్రి పాటిల్‌కు అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

పార్లమెంటులోని ఆంధ్రప్రదేశ్ సభ్యులు 13 మంది, కేంద్ర ఆహార వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎస్ కె పాటిల్‌ను కలుసుకొని, కర్నూలులో ఒక చక్కెర ఫ్యాక్టరీని నిర్మించటానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవలసిందిగా కోరారు.

నంద్యాల ప్రాంతంలో 12 వేల ఎకరాలలో చెరకుపంటను పండించటానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించినందువల్ల, ఈ ప్రాంతంలో చక్కెర ఫ్యాక్టరీ ఒకటి ఉండటం అవసరమని మెమోరాండంలో వారు తెల్పారు.

ఆర్థికంగా వెనుకబడివున్న కర్నూలు ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధిని తెచ్చేందుకు ప్రభుత్వం తగినంత ప్రోత్సాహమివ్వాలని కూడా వారా మెమోరాండంలో కోరారు.

వరంగల్‌లో వైద్య నిపుణుల బృందం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగల్లు, ఏప్రిల్ 6

వరంగల్లు మెడికల్ కళాశాలకు భోదన హాస్పిటలుగా మహాత్మాగాంధి హాస్పిటలూ అనువైనదిగా యున్నదీ, లేనిదీ విచారించి దానిలో ఇంకా ఏర్పరచవలసిన సౌకర్యాలను గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన త్రిసభ్య మెడికల్ నిపుణుల కమీషన్ మొన్న వరంగల్లు నగరానికి వచ్చింది. వారికి హన్మకొండ రహదారుల బంగ్లాలో జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అబ్దుల్ కలాంసిద్దీకి మరియు మెడికల్ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ తురగా లక్ష్మీనారాయణగారు స్వాగతం చెప్పారు.

కమీషన్ నగరంలో ఉన్న కొద్ది సమయంలో వరంగల్లు మహాత్మా గాంధి స్మారక ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన రెండువందల పడకల వార్డులను దర్శించి భోధనకు అనువుగా వానిని రూపొందించుటకు తగిన సూచనలిచ్చారు. వారు నగరంలోని మిగతా ప్రసూతి శాలలను కూడా దర్శించారు

కమీషన్ నాయకుడు డా॥ చలపతి నాయుడుగారు మా ప్రతినిధి తో మాట్లాడుతూ కమీషన్ తన రిపోర్టు తొందరలో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్టు తెల్పినారు వరంగల్లు బ్రాంచి మెడికల్ అసోసియేషన్ వారి సమావేశంలో పాల్గొనిన అనంతరం తిరిగి సాయంత్రం హైదరాబాద్ వెళ్లినారు.

సర్పగంధిని మించిన మూలిక

బొంబాలు, ఏప్రిల్ 5

రక్తపు పోటును నివారించడంలో సర్పగంధిని మించిన మూలికను ఢిల్లీ ఆయుర్వేద మండలి కనుగొన్నట్టు నేడిక్కడ ప్రకటించబడినది టీసీధనియా అనే ఈ కొత్త మూలికపై జరిగిన ప్రయోగాలు చాలా సంతృప్తి కరంగా ఉన్నాయని కూడా తెలుస్తున్నది. ఈమూలిక సర్పగంధిని మరుగుపరచగలదనీ, ఈ మూలిక వేళ్ళ లక్షణాలపై కూడా పరిశోధనలు జరుగుతున్నాయని, సర్పగంధి కంటె ఈ మూలిక రెట్టింపు గుణం ఇవ్వగలదని ఢిల్లీ ఆయుర్వేద మండలి ప్రకటించింది

వివాదప్రాంతంలోనికి పాకిస్థాన్ కుటుంబాల అక్రమప్రవేశం

—:(o):—

ఇండియా అధిక్షేపణ: లోక్‌సభలో శ్రీ హజారికా వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

త్రిపురా ప్రాంతంలోని జలయా ప్రాంతంలోకి తూర్పు పాకిస్థాన్‌కు చెందిన 12 మంది కుటుంబీకులు ఇటీవల ప్రవేశించినట్లు భారత ప్రభుత్వానికి సమాచారం అందిందని లోక్‌సభలో విదేశాంగ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జె యన్. హజారికా నేడు వెల్లడించారు.

పాక్ కుటుంబీకులు జొరబడిన ప్రాంతం వివాద ప్రాంత మనే విషయాన్ని పాకిస్థాన్ ప్రభుత్వం గూడా గుర్తించిన విషయమేనని వారు వివరించారు.

ఆ కుటుంబీకులందరిని తిరిగి పంపించే విషయమై అవసరమైన చర్యలను గైకొంటున్నట్లు గూడా వారు వివరించారు

త్రిపురాకు చెందిన సబ్‌రూం, అమార్పూర్ ప్రాంతాలకు చెందిన పార్లమెంటు సభ్యులు యీ విషయమై అడిగిన ప్రశ్నలకు జవాబు చెబుతూ శ్రీ హజారికా పై విషయాలు వెల్లడించారు.

పాకిస్తానీ కుటుంబీకులు యీ ప్రాంతంలోకి ప్రవేశించినట్లు స్థానిక ప్రజలద్వారా ప్రభుత్వానికి సమాచారం అందిందని వివరించారు.

ఈ వివాదాస్పద ప్రాంతంలోకి ఇటు భారతీయులుగాని, అటు నుంచి పాకిస్థానీయులు గాని జొరబడటాన్ని ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు ప్రోత్సహించరాదని ఉభయ ప్రభుత్వాలు లోగడ అంగీకరించినట్లు వారు ప్రకటించారు

పాకిస్తానీ కుటుంబీకుల ప్రవేశం విషయాన్ని ఢాకాలోని తూర్పు పాకిస్థాన్ అధికారుల దృష్టికి, త్రిపురా అధికారులు తీసుకవెళ్లినట్లు గూడా వారు తెల్పారు.

యీ ప్రాంతీయ వివాదం ఎప్పుడు తేలుతుందని అడగ్గా వారిలా చెప్పారు.

యీ వివాదాస్పద ప్రాంతం గురించి లోగడ 1959 అక్టోబర్‌లో జరిగిన ఒప్పందం ప్రకారం ఉభయ ప్రభుత్వాలు పరస్పరం, ఆ ప్రాంతాన్ని గురించిన హక్కు విశేషాలను సమర్పించుకోవలసి వున్నది. భారత ప్రభుత్వం ఈ విషయంలో తన బాధ్యతను నిర్వర్తించిందనీ, కాని పాకిస్థాన్ ప్రభుత్వం యింతవరకు తన హక్కుల నిరూపణ పత్రాన్ని ఇండియాకు సమర్పించలేదనీకూడా వారు తెల్పారు

పాకిస్థాన్ నుంచి హక్కుల నిరూపణ పత్రం అందిన వెంటనే వివిధ స్థాయిలలో యీ 'ప్రాంతీయ వివాద పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు గైకొనగలదని వారు తెల్పారు.

లావోస్‌లో శాంతి స్థాపనసమస్య

బ్రిటన్, రష్యాలమధ్య చర్చలు ప్రారంభం

లండన్, ఏప్రిల్ 6

లావోస్‌లో శాంతి స్థాపనకు చేయవలసిన ఏర్పాట్లపై బ్రిటన్, ప్రాన్సుల మధ్య సవివరమైన చర్చలు ప్రారంభమైనట్లు బ్రిటిష్ విదేశాంగ శాఖప్రతినిధి ఒకరు నిన్న స్పష్టపరచారు.

బ్రిటిష్ ప్రతిపాదనను రష్యా అంగీకరించకపోయినా చర్చల సరళి ప్రోత్సాహకరంగా ఉన్నదని అధికార వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

యుద్ధవిరమణపై నమ్మకం ఒప్పందం, లావోస్ పర్యవేక్షక సంఘాన్ని పునరుద్ధరించమని భారత ప్రధాని శ్రీ నెహ్రూను కోరుతూ చేయవలసిన విజ్ఞప్తి ముసాయిదా లావోస్ సమస్యపై జరుగనున్న అంతర్జాతీయ సమావేశానికి హాజరు కావలసిందని మరో 12 రాజ్యాలకు పంపవలసిన ముసాయిదాలపై చర్చలు జరిగాయనీ, ఈ ముసాయిదాలు బ్రిటిష్ ప్రభుత్వానికి పంపబడ్డాయనీ, తెలుస్తున్నది.

ఢిల్లీలో సన్నాహాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

రష్యా, బ్రిటన్‌లనుంచి ఆదేశం చేరిన 48 గంటలలోగా లావోస్ అంతర్జాతీయ పర్యవేక్షక సంఘ సమావేశాన్ని ఏర్పాటుచెయ్యడానికి భారత ప్రభుత్వం సన్నాహాలను చేస్తున్నది.

బెల్జియం నూతన ప్రధాని

బ్రస్సెల్సు, ఏప్రిల్ 6

బెల్జియన్‌రాజు బదావిన్ నేడు కెథలిక్ పార్టీ అధ్యక్షుడు మాథుస్ లీవర్సును ప్రధానిగా నియమించబోతున్నట్లు వ్యక్తపరచారు.

1961-62 లో రాష్ట్రంలో 308 కొత్త బస్సులు

రోడ్డు రవాణా కార్పొరేషన్ పథకం: 7 సి. మార్గంలో రెండంతస్తుల బస్సులు

హైదరాబాదు, ఏప్రిలు 6

(ఆంధ్రభూమి ప్రతినిధి)

1961-62 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషను వారు మొత్తం 308 బస్సులను ప్రవేశపెడతారు. ఇందులో 15 రెండంతస్తుల బస్సులు, 8 డీలక్సు బస్సులు ఉంటాయి.

కొత్తగా వచ్చే 15 రెండంతస్తుల బస్సులను జంటనగరాల్లోనే నడుపుతారు

కొత్తగా కానే 8 డీలక్స్‌బస్సులలో ఐదింటిని ప్రస్తుతం డీలక్సు బస్సులు నడుస్తున్న రోడ్లపైనే నడుపుతారు కొత్తగా తిరుపతి - విజయవాడ, హైదరాబాదు-ఏలూరు, హైదరాబాదు నిజాంసాగరుల మధ్య మూడు డీలక్సు బస్సులను ప్రవేశపెడతారు

నగరంలో '7-సి' మార్గంలో రెండంతస్తుల బస్సులను ప్రవేశపెడతారు. ఈ విషయమై సికిందరాబాదు సేషను వద్ద ఉన్న ఓవరు బ్రిడ్జి క్రింది భాగాన్ని లోతు చేయవలసిందిగా పురపాలక సంస్థకు కార్పొరేషన్ కోరింది

రాజీగంజ్ నుండి బయల్దేరి బేగంపేట, పంజగుట్ట ప్రాంతాలను కలిపే ఒక సర్క్యులరు మార్గాన్ని కూడా కొత్తగా ప్రవేశపెట్టాలని కార్పొరేషను తలంపు. ఈ మార్గంలో ఉన్న విద్యుత్ తంతులను తదితర తీగలను తొలగించవలసిందిగా సంబంధించిన అధికార్లను కోరింది

ఈ వివరాలు రోడ్డురవాణా కార్పొరేషను ప్రధాన నిర్వహణాధికారి శ్రీ గురుప్రసాద్ నిన్న 'ఆంధ్రభూమి' ప్రతినిధికి తెలిపారు.

బోధన్ చక్కెర ఫ్యాక్టరీ గుమస్తా హత్య

—:(o):—

బోధన్ బాన్సువాడ రోడ్డుమీద సాయుధ దోపిడీదార్లచే రు. 35 వేల అపహరణ

హైదరాబాదు: ఏప్రిల్ 6

ఇక్కడికి నూరు మైళ్ల దూరంలో ఉన్న బోధన్‌లో నిన్న సాయంకాలం కొందరు సాయుధదుండగులు చాటుగా దాగి ఉండి: కార్మికులకు జీతాలు బట్వాడా చేయటానికి పోతున్న జీపుపైపడి ఒక ఫ్యాక్టరీ గుమస్తాను హత్యచేసి. గూర్ఖా గార్డును, కమీయర్‌ను గాయపరచి రు35 వేల రూపాయలను అపహరించి పారిపోయారు. జీపు పోతుండగా దారిలో తుపాకులుచూపించి దానిని అడ్డగించారు. అడ్డంపోయిన గుమస్తాను హత్యచేశారు. జీపులోఉన్న మిగిలినవారికికూడా గాయాలైనవి. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

నిజాం పంచదార ఫ్యాక్టరీకి చెందిన ఈ జీపుకారు రు. 35,000 లతడబ్బు తీసుకుని నిజామాబాదు జిల్లా బోధన్ నుండి బయల్దేరింది. బాన్సువాడలో ఈ ఫ్యాక్టరీ తోటలలో పని చేస్తున్న ఉద్యోగులకు వేతనాలు పంచడానికై ఒక కామియరు, ఒక గుమాస్తా, ఒక గూర్ఖా కాపలావాడు జీపులో వెళ్తున్నారు జీపు చాలా దూరం సాగి పోయింది. ఎక్కడి నుండో తుపాకులు తీసుకునిసాయుధ దోపిడీదార్లు జీపును ఆపివేశారు అడ్డం వచ్చిన గుమాస్తాను కాల్చి చంపివేశారు. కామియరు వద్దనుండి మొత్తం రు 35 000 లు లాక్కుని వీరు ప్రక్కనే అడవులలోకి మాయమైనారు. తప్పించుకోడానికి ప్రయత్నించినవాచీయరుకూడా తుపాకి గాయాలుతగిలినట్లు తెలుస్తున్నది సమాచారం అందగానే పోలీసులు సంఘటన జరిగిన స్థలానికి వెళ్ళి పరిశోధన ప్రారంభించారు.

==*==

బ్రిటిష్‌రాణి పర్యటన వ్యయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

బ్రిటిష్‌రాణి,భారతదేశాన్ని సందర్శించిన సందర్భంలో వారికి వివిధ ప్రాంతాలలో ప్రభుత్వం తరఫున జరిగిన స్వాగత కార్యక్రమాలకు ఇప్పటివరకు 655 039 రూపాయలు వ్యయమైనట్లు విదేశాంగశాఖ, పార్లమెంటరీ కార్యదర్శి సాదత్ అలీఖాన్ నిన్న లోక్ సభలో వెల్లడించారు.

పురపాలకసంఘ కమిషనరుపై కోర్టు ధిక్కారనేరం

హైకోర్టుచే నోటీసుల జారీ:

హైదరాబాదు, ఏప్రిల్ 6

హైదరాబాదు పురపాలక సంఘం కమిషనరుకు, సుల్తాన్‌బజారులోని పురపాలక సంఘం శాఖాధికారికి కోర్టు ధిక్కరణ నేరం క్రింద ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజను బెంచీ నోటీసులు జారీ చేయడానికి ఉత్తరువు చేసింది.

ఈ కేసు వివరాలు యీ దిగువ విధంగా ఉన్నాయి:

సుల్తాన్‌బజారులోని హష్మత్ గంజ్‌లో ప్రయివేటు వీధిలోని ఒక ఇంటిని సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీ టి. వి. శర్మ రాజాయిందర్‌మల్ వద్ద కొన్నారు. రాజాయిందర్‌మల్ యింటికెదురుగా ఉన్న బాళీసలంలో రెండతస్తుల మేడ నిర్మాణానికి పురపాలకసంఘం అనుమతించింది ఏప్రిల్ 1959 లో ఖాళీసలం మొదలైన వాటిని ఆవృతం చేయడానికి కాంపౌండుగోడ నిర్మాణం నిమిత్తం అనుమతికై శ్రీ శర్మ దరఖాస్తు పెట్టుకున్నాడు. ఆగస్టు 1959 లో పురపాలకసంఘం అనుమతిని యిచ్చి ఆయనవద్ద లైసెన్సు రుసుము వసూలు చేసుకున్నారు. జూన్ 1960 లో ఆ అనుమతిని పునర్పరీకరించవలసిందిగా శ్రీ శర్మ మరోధరఖాస్తు పెట్టుకున్నారు. 60 రోజులవరకూ పురపాలక సంఘంవారు మౌనం వహించారు మౌనం అంగీకార సూచకంగా భావించి శ్రీ శర్మ నిర్మాణాన్ని ప్రారంభించారు.

1960 నవంబరు 24 న శ్రీ శర్మ గ్రామాంతరం వెళ్ళిన సందర్భంలో 4 గురు పోలీసులతో సహా పురపాలక సంఘం అధికారులు వచ్చి నిర్మాణం అవుతున్న దాన్ని కూలగొట్టారు

తాను తిరిగి రాగానే శ్రీ శర్మ హైకోర్టులో రిట్టు దరఖాస్తు పేశారు. 1960 లో హైకోరు శ్రీ శర్మ చేస్తున్న నిర్మాణాలలో జోక్యం కలిగించుకోవద్దని పురపాలక సంఘాన్ని ఇంజెక్షను నోటీసు ద్వారా అదేశించింది

1961 ఫిబ్రవరి 2 న సుల్తాన్ బజారు శాఖాధికారి కూలీలతోసహా ఫిబ్రవరి 21న కమీషనరు శ్రీశర్మకు వ్యాతపూర్వకమైన నోటీసులు జారీ చేస్తూ బలవంతంగా శర్మ నిర్మిస్తున్న నిర్మాణాలను కూలగొట్టిస్తామని బెదిరించారు.

ఈ కేసులో మూడు విధాలుగా న్యాయస్థాన ధిక్కరణ జరిగిందని శ్రీ శర్మ వాదించారు.

1. వీధి ప్రయివేటుపై ఉండగా అది పబ్లిక్ వీధిఅని ఈ ఇద్దరు ప్రతివాదులు అబద్ధపు ప్రమాణాలు చేస్తూ పత్రాలు దాఖలుచేసి న్యాయ కార్యభంగానికి పూనుకున్నారు, 2 కమీషనరు సమర్పించిన 'కౌంటర్ అఫిడవిట్' లోనే కోర్టు ధిక్కరణ ధ్వని సోంది 3 ఉద్దేశపూర్వకంగాఇద్దరు ప్రతివాదులూ హైకోర్టు ఇచ్చిన, ఇంజంక్షను ఉత్తరువు ధిక్కరించారు

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్క్, ఏప్రిల్ 6

ప్రారంభ ధర	33 07
ముగింపు ధర	33 07

21 రోజులలో కాంగో నుండి విదేశీ బలాల ఉపసంహరణ

సమితిలో భారత యుగోస్లావియాలతో బాటు 14 దేశాలచే తీర్మానం ప్రతిపాదన

న్యూయార్కు, ఐక్యరాజ్యసమితి ఏప్రిల్ 6

భారత, యుగోస్లావియా దేశాలు మరో 12 దేశాలూ కలిసి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి నిన్న ఒక తీర్మానాన్ని సమర్పించాయి. సమితి ఆదేశంలోని అన్ని విధాల విదేశీ బలాలు సైనిక, రాజకీయ తదితర విదేశీ వ్యక్తులు 21 రోజులలో కాంగో నుండి తరలి పోవాలని ఈ తీర్మానం కోరుతున్నది.

ఈ గడువులో కనుక విదేశీయులు ఖాళీ చేయక పోయినట్లయితే, సమితి చార్టరుకు అనుగుణ్యంగా తగు చర్యలు తీసుకోవాలని తీర్మానంలో కోరారు బెల్జియం ప్రభుత్వం సమితి లక్ష్యాలకు అనుగుణంగా ప్రవర్తించిదద్దుతా సమి, సర్వసభ్య సభ కోరికలకు అనుగుణంగా మసలకోవాలని తీర్మానం అరిస్తున్నది

తీర్మానంపై సంతకాలు చేసిన తదితర దేశాలు బర్మా, సింహళం మనా, గినియా, ఇండోనిషియా ఇరాక్, మాలీ, మొరాక్, నెపాల్, సంయుక్త అరబ్ రిపబ్లిక్, సౌదీఅరేబియా ప్రభృతదేశాలు.

మీనన్ ప్రసంగం

ఐరోపా, ఏప్రిల్ 6

కాంగోలో సమితి నిర్వాహక చర్యలపై నడుస్తున్నవిమర్శలను వ్యక్తిగతంగాకాక సంస్థాగతంగా పరిగణించవలసి ఉన్నదని నిన్న ఒక రాజ్యసమితి సర్వప్రతినిధి సభలో భారత రక్షణమంత్రి శ్రీ వి కృష్ణమీనన్ స్పష్టంచేశారు

సమితి ఉన్నత కార్యదర్శిని "వ్యక్తి"గా చూడటంకన్న "సంస్థ"గా చూడాలనికూడా ఆయన అన్నారు

నిన్న సమితి సర్వసభ్య సమావేశంలో ఉన్నతకార్యదర్శి శ్రీ

[మిగతా 4వ పేజీలో]

ఫరకా బ్యారేజికి పాక్ అభ్యంతరం

—:(o):—

ఖాతరు చేయరాదని ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 6

ఫరకా బ్యారాజి నిర్మాణం విషయంలో పాకిస్థాన్ లేవనెత్తిన అభ్యంతరాలను ఖాతరు చేయ్యకుండా అనుకున్న ప్రకారం కార్యక్రమాన్ని కొనసాగించాలనే ప్రభుత్వం నిర్ణయించినదని విదేశాంగశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్‌అలీఖాన్ నేడు లోక్‌సభలో వెలడించారు ఈ విషయంలో పాకిస్థాన్ అధ్యక్షుడు మార్షల్ అయూబ్ ఖాన్ వద్దనుంచి ఒక లేఖ ప్రభుత్వానికి వచ్చింది కాని ఆ లేఖాంశాలు తనకు తెలియవని ఆయన అన్నారు.

ప్రాచీన కాలమునుండియు అమెరికా ఆది నివాసులు పొగాకును బ్రహ్మాండ శక్తియొక్క వరప్రసాదమని పూజించేవారు పండుగ సమయమందు యుద్ధవోపమునందు పొగాకు విరజల్లబడేది. అనావృష్టి కాలమునందు పొగాకు పొడిగారిలో వర్షదేవి సముద్రరేవులో చేపలు లేకపోయినప్పుడు ఆది నివాసులు పొగాకు తునకలను దానిలో అక్కడక్కడా రవ్వేవారు.

పొగాకు గాథ...2

పంచాంగం

శుక్రవారం

7 ఏప్రిల్, 1961

శ్రీ ప్లవ సం॥ ర వైత్ర బహుళ షష్ఠి ఉదయం 6 37 వరకు ఉ॥ పరి సప్తమి తెల్లవారుజామున 4–46 వరకు. మూలరాత్రి 7-47 వరకూ వర్జ్యం సాయింత్రం 6.15 మొదలు 7-47 వరకూ పు స ః తెల్లవారు జామున 4 58 మొదలు శుక్రమౌ ఢ్యారంభం.

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు మంది, ప్రత్తినూలు నిలకడ, నూనె దినునులు తేజి, చింతపండు బెల్లం, పసుపు మిర్చి తేజి, ధాన్యాలు అవరాలు నిలకడగా ఉండును.

రైతులకు:- పశువృద్ధికి, ధాన్యాలు కొనుటకు, దున్నుటకు, భూకా మందులతో సహాయం పొందుటకు మంచిది.

మంచి చెడ్డలు:- ప్రయాణాలకు, ధన సహాయం పొందుటకు, నూతన ప్రారంభములకు, వ్యాపార వృద్ధికి, స్థిరాస్తి పరిష్కారాలకు, లాయర్లతో వ్యవహరించుటకు డిక్రీలు అమలు పర్చుటకు: శుభ కార్యాలకు, సెక్యులేషన్‌కు మంచిది.

అదృష్ట సంఖ్యలు:- 6-7-8

ఆంధ్ర భూమి

గురువారం, 7 ఏప్రిల్ 1961

బెల్జియం ప్రభుత్వ నిర్ణయం

భద్రతా మండలి పిబవరి 21వ తేదీ చేసిన తీర్మానాన్ని అంగీకరించి కాంగో నుంచి పూర్తిగా వైదొలగడానికి నిర్ణయించుకున్నట్లు బెల్జియంప్రభుత్వం ।బసెల్స్‌లోని సమతి ప్రతినిధికి తెలియజేసింది. కాంగోలో బెల్జియం సైనిక సిబ్బంది, రాజకీయ సలహా దారులు వున్నంత కాలం దేశంలో శాంతి ఏర్పడే అవకాశం లేదు. కాంగోపై గల రాజకీయ అధికారాన్ని పూర్తిగా వదులుకుని, ఆ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చిన తరువాత యథార్థానికి బెల్జియంకు ఆదేశంలో పనిలేదు. కాంగోకు ఎలాంటి రాజ్యాంగవిధానం వుండాలో కాంగోలో ఏ రాజకీయ పక్షం పరిపాలనాధికారాన్ని స్వీకరించాలో నిర్ణయించుకోవలసిన వారు కాంగోలీలు. బెల్జియం ఈ పరిస్థితిని సహించ లేక పోవడం వల్ల, అధికారాన్ని వదులుకున్నా దేశంనుంచి వైదొలగడానికి సిద్ధంగా లేకపోవడం వల్ల, కాంగోలో అంతః కలహాలను ప్రోత్సహించి అక్కడ మరి కొంత కాలం బెల్జియం ప్రమేయంఅవసరమనే బావాన్ని కాంగోలీ నాయకులకు కల్పించింది. రాజ్యాధికారం కొరకు కాంగో నాయకుల మధ్య పోరాటాన్ని ప్రోత్సహించి, ఒక వర్గానికి ప్రత్యక్షంగా సైనిక సహాయం చేయడం ప్రారంభించింది. బెల్జియంవిధానం కాంగోలో కల్లోల ప్రజ్వలనకు దోహదం చేసింది.

పశ్చిమ రాజ్యాలు బెల్జియం విధానాలను ప్రత్యక్షంగా ఆమోదించక పోయినా, స్పష్టంగా నిరసింపకపోవడం వల్ల, దేశంలో పరిస్థితులు పూర్తిగా విషమించినవి. కాంగోలోని ఒక పక్షం తరఫున దేశ అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం కల్పించుకొనేందుకు కమ్యూనిస్టు దేశాలకు అవకాశం లభించినది. అగ్ర రాజ్యాల మధ్య ఏర్పడిన వైషమ్యాలు, కలతలు కాంగో జాతీయ నాయకుల దారుణ హత్యకు కూడా కారణమైనవి. దేశంలో సైనిక సంఘర్షణలను నివారించి, శాంతిని నెలకొల్పడానికి ఐక్యరాజ్య సమితి తీసుకున్న చర్యలన్నీ విఫలమైనవి.

కాంగో ప్రథమ ప్రధాన మంత్రి లుముంబా, ఆయన ముఖ్య అనుచరుల హత్య జరిగిన తరువాత దేశంలో పరిస్థితులు మరింత విషమించినవి. తన నరివె సమావేశంలో లుముంబా అనుయాయులు తప్ప, ఇతరులందరూ సమావేశమైకాంగో భవిష్య రాజ్యాంగం ఎలా వుండాలోనిర్ణయించుకున్నారు. గిజెంగా మాత్రం ఈ సమావేశంలో పాల్గొనలేదు. క్రిందటి వారమే గిజెంగా ప్రభుత్వం కసవూబు, షోంబె ప్రభృతులు రూపొందించిన పథకాన్ని ఆమోదించేందుకు సుముఖంగా వున్నట్లు వార్తలు వచ్చినవి. అయితే ఈ వారంరోజుల్లోనూ కాంగోలో పరిస్థితులు మరీ విషమించినవి. షోంబే సమితిపై యుద్ధం ప్రకటించకపోయినా, సమితి సేనలపై దౌర్జన్య చర్యలను సాగిస్తున్నారు.

కాంగోలో శాంతి ఏర్పడందే, కాంగో సమస్యకు పరిష్కారం లభించక ముందే సమితి అక్కడ్నించి వైదొలగదు. బెల్జియం ఈ విషయాన్ని గ్రహించే చివరికి కాంగోలో వున్న బెల్జియం ఉద్యోగులందర్నీ ఉపసంహరించుకోడానికి నిర్ణయించింది. అయితే బ్రసెల్స్ ప్రభుత్వం ఇలా నిర్ణయించడం ఇది ప్రథమంగాదు. కనుకనే ఈ నిర్ణయాన్ని ఎప్పుడు ఎంతవరకు అమలు జరుపుతుందో చూడవలసి వుంది. అంతఃకలహాలతో విచ్ఛిన్నమైపోయిన కాంగో నుంచి బెల్జియం పొందగల ప్రయోజనంలేదు. బ్రసెల్స్ ప్రభుత్వం ఈ విషయం గ్రహించి వెంటనే తన సిబ్బందిని ఉపసంహరించు కుంటే కాంగో సమస్యా పరిష్కారానికి అనుకూల పరిస్థితులు ఏర్పడగలవు.

ప్రణాళికా విజయానికి తోడ్పడాలి

యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ జగ్గయ్య ప్రసంగం

నర్సరావుపేట, ఏప్రిల్ 6

నర్సరావుపేట యువజనకాంగ్రెసు కార్యకర్తల సమావేశము శ్రీ కె. వెంగళరెడ్డి (నాదెండ్ల పంచాయితీ అధ్యక్షులు) అధ్యక్షతన యీ నెల 3 న జరిగినది.

ప్రముఖ సీని నటుడు శ్రీ కె. జగ్గయ్య యీ సమావేశమునకు హాజరై యువజనులు, ప్రణాళిక అనుఅంశముపై మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళిక విజయమునకు యువజన సంఘ కార్యకర్తలు తోడ్పడాలని జన్నారు. రాష్ట్ర కాంగ్రెసు సంఘ సభ్యులు శ్రీ గుజ్జుల గంగాధరరెడ్డి, జిలా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వెంకటరెడ్డిగార్లు ఏప్రిల్ 7,8 తేదీలలో గుంటూరులో జరుగు జిల్లా యువజన కాంగ్రెసు ప్రథమ మహాసభకు యువకులు ఎక్కువ మంది హాజరై మహా సభను జయప్రదము చేయాలని కోరారు.

పట్టణ యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యం. జి. కృష్ణారెడ్డి అభివందనలతో సభ ముగిసింది.

నరసంపేటలో నీటి వనరుల మరమ్మతు

1961 లో రు 46 వేలు వ్యయం

మహబూబాబాద్, ఏప్రిల్ 5

నరసంపేట తాలూకాలో గత ఆరిక సంవత్సరంలో 48 చిన్న నీటి వనరులు (అందులో 29 చెరువులు) మరమ్మత్తు చేయబడినాయి వాటికైన మరమ్మత్తు వ్యయం రు. 46,000 లు.

సాగునీటి బావుల త్రవ్వకానికి గాను 25 మంది రైతులకు తలా రు. 750 లు విరాళం యిచ్చారు మహబూబాబాద్ డివిజన్‌లో.

పేదరికం తరతరాలుగా మనల వెంటాడుతున్న జాడ్యం

:(o):

కష్టించి పనిచేయుట ద్వారా యీ వ్యాధిని పారద్రోలాలని ప్రధాని ఉద్బోధ

సతసారి, ఏప్రిల్ 6

కులమత కక్షలను, ఉద్రేకాలను స్వస్తి చెప్పి, జాతీయ సమైక్య పథకంలో, సోషలిస్టు లక్ష్యసాధనకెసి ప్రకలు పురోగమించాలని ప్రధాని నెహ్రూ నిన్న యిక్కడ జరిగిన బహిరంగ సభలో ఉద్బోధించారు.

బాహ్య శత్రువులకంటెను టితంలో దేశాన్ని అధోగతిపాలు చేసింది యీ కుల, మత వైషమ్యాలు స్పర్థలేనని వారు హెచ్చరించారు.

"ఇటీవల జబల్పూరు ప్రాంతంలో ప్రజ్వరిల్లిన మత కలహాలను ప్రస్తావించి ఇంతకు పూర్వం యీ మత కలహాలకు ఉద్రేకాలకు బ్రిటిష్ వారు కారకులని నిందిస్తుండేవారు కాని యీనాడు ఎవరిని నిందించేట్లు? మనలను మనమే నిందించుకోవాలి మత కలహాలు మతాలకు, దేశానికి గూడా హానికరం" అని హెచ్చరించారు.

భారతదేశ మత ప్రసక్తి లేని రాజ్యం దేశంనుంచి దరిద్రదేవతను పారద్రోలేందుకు మనం కంకణం గట్టుకున్నాం. పేదరికం అనేది ఇండియాకు చాలా పురాతనమైన జాడ్యం మన సాంఘిక వ్యవస్థకూడా కొంతవరకు ఈ దరిద్రానికి హేతువు సమాజంలో యే కొద్దిమందో గాక, ప్రజలందరూ అభివృద్ధిచెందినపుడే దేశం ప్రగతిపథంలో పురోగమించినట్లవుతుంది కాబట్టి మన సాధన, సంపత్తిని సద్వినియోగ పరచుకునేందుకు క్రమబద్ధమైన ప్రణాళికలు వేసుకోవాలి" అన్నారు

స్వాతంత్ర్యం సముపార్జనా నంతరం ఇండియా చాలపురోగమించింది ప్రాజెక్టులు నిర్మాణానికి విశేషంగా డబ్బుకావాలి. అవి నిర్మించడానికి, వాటి ఫలితాలు పొందెందుకు కొంత కాలం పట్టుతుంది అందాకా సాంకేతిక శక్తి, యుక్తులను కూడ కట్టుకొని, శ్రమించి సంపదను పెంపొందించేందుకు అందరం కృషి చేయాలన్నారు

నవసమాజ నిర్మాతలైన బాల బాలికలకు మంచి విద్య, శిక్షణ యిచ్చేందుకు మనం కేంద్రీకరించి కృషి చేయాలని ఉద్బోధిస్తూ ప్రధాని తమ ప్రసంగాన్ని పూర్తిచేశారు. 23 సంవత్సరాల పిమ్మట ప్రధాని యీ పట్టణానికి వచ్చారు.

జైపూర్ స్టేట్ బ్యాంక్ దోపిడి కేసు

పాకిస్తాన్‌లో మూడవ ముద్దాయి అరెస్టు

బొంబాయి, ఏప్రిల్ 5

గత జూన్‌లో బొంబాయిలోని జైపూర్ స్టేటు బ్యాంకులో జొరబడి లక్ష రూపాయలు కాజేసుకువెళ్ళి, అప్పటినుంచి పరారీలో ఉంటున్న ఒక ముద్దాయిని పాకిస్తాన్‌లో పోలీసులు నిర్బంధించినట్లు బొంబాయి పోలీసు అధికారులు నేడు ప్రకటించారు. ఈ బ్యాంకు దోపిడీలో మొత్తం ముగ్గురు పాల్గొన్నట్లు పోలీసుల ఆరోపణ లాహోరులో పాకిస్తాన్ పోలీసులు అరెస్టు చేసిన యీ షేర్‌సింగ్ బిషన్‌సింగు కోసం గత పదినెలలుగా ఇండియా, పాకిస్తాన్ దేశాలలో పోలీసు అధికారులు గాలించుతున్నారు.

ఈ బ్యాంకు దోపిడిలో పాల్గొన్న మిగిలిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి, వారివద్దరు 48 వేలు స్వాధీనపరచుకున్నారు

గత జూన్ 4 తేదీన జైపూర్ బ్యాంకు 'డామా బందరు' శాఖా కార్యాలయం తెరచే సమయంలో సాయుధ పాణులైన ముగురువ్యక్తులు బ్యాంకు కార్యాలయంలో జొరబడి ఐదుగురిని కత్తిపోట్లకు గురిచేసి రు 105 వేల రూపాయలు తీసుకొని పరారీ అయినారు. ఆ కేసు సందర్భంలో ఆఖరిముద్దాయి యిప్పుడు పాకిస్తాన్‌లో పోలీసులకు పట్టుబడ్డాడు

ఉత్తర ప్రదేశ్ పి. సి. సి. అధ్యక్షత

శ్రీ జైన్ ఎన్నిక తథ్యమని అభిజ్ఞవర్గాల భావన

లక్నో, ఏప్రిల్ 5

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా కేంద్ర మాజీ ఆహార వ్యవసాయ శాఖా మంత్రి శ్రీఅజిత్‌ప్రసాద్ జైన్ ఎన్నికకావటం తథ్యమని తెలుస్తున్నది.

శ్రీ జైన్ శ్రీ నెహ్రూ అభ్యర్థి అవటం వల్ల రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవికి పోటి వుండటం అసంభవమని కూడా కొందరు భావిస్తున్నట్లు తెలుస్తున్నది

శ్రీ జైన్ ఎన్నిక. రాష్ట్ర కాంగ్రెస్‌లోని రెండువర్గాల సామరస్యానికి తోడ్పడగలదని కాంగ్రెసు వర్గాలు భావిస్తున్నాయి.

పరిశ్రమలలో గుత్తపోకడలు

ప్రభుత్వం తగుచర్యలు తీసుకొనాలని అంచనాల సంఘం సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

భారీ ఎత్తున పరిశ్రమలలో గుత్త ధోరణులు ।పబలకుండా వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖలోని అభివృద్ధి విభాగం తగు అదుపు చర్యలను తనుకొనాలని లోక్‌సభ అంచనాల సంఘం నేడు సభకు సమర్పించిన నివేదికలో సిఫార్సు చేసింది వివిధ పారిశ్రామిక సంస్థలకు, వాణిజ్య సంసలకు ఉన్న పరిశ్రమల విషయంలో సమగ్రమైన సర్వేజరపాలని కూడా ఈసంఘం సూచించింది. పారిశ్రామిక రంగంలో పలుకుబడి కలిగిన వ్యక్తులకు చక్కెర లైసెన్సులను ఇవ్వడాన్ని ఈ సంఘం విమర్శించి ఈ చర్యను బట్టి సహకార రంగం ఈ బాధ్యతల నిర్వహణకు సంసిద్ధంగా లేదని ప్రభుత్వం నిర్ణయించినట్లయినదని పేర్కొన్నది వాణిజ్య, పరిశ్రమల శాఖలోని అభివృది విభాగం కార్యక్రమాలపై సమగ్ర పరిశీలన జరిపి ఈ విభాగం సామర్థ్యాన్ని పెంచడానికి తగు చర్యలు తీసుకొనాలని కూడా సూచించింది,

విషాహారం వల్ల ఇద్దరి మరణం

హైదరాబాద్, ఏప్రిల్ 5

విషలుకషితమైన ఆహారాన్ని భుజించటం వల్ల గత ఆదివారం నాడు అనంతపూరు తాలూకాలోని కాటగాని కాల్వ అనే గ్రామంలో ఇద్దరు మరణించినట్లు తెలుస్తున్నది

పంటల తెగులుకు ఉపయోగించే క్రిమి సంహారినిని ఉపయోగించి ఉండిన మటి పాత్రలో చాలకాలంగ నిలువయుంచిన సేమియాతో చేసిన చపాతీలను ఒక విందు సందర్భంలో 11 మంది తిన్నారు. కొద్దిసేపటికి వారందరికి వాంతులవటం ప్రారంభమైంది.

దాని ఫలితంగా ఒక స్త్రీ, మూడు సంవత్సరాల బాలిక మరణించారు. పోలీసులు ఈ విషయమై దర్యాప్తు చేస్తున్నారు

ఆఫ్రికా సమైక్యసంఘం

ఏప్రిల్ 10 న బాండుంగ్‌లో సమావేశం

కైరో, ఏప్రిల్ 6

ఆఫ్రికా ప్రజల మహాసభకు హాజరయిన ప్రతినిధివర్గాల నాయకులంతా, యీ సమావేశం ముగిసీ ముగియటంతో విమానంలో బయలుదేరి ఏప్రిల్ 10 న బాండుంగ్‌లో జరగే ఆఫ్రికా సమైక్య సంఘ సమావేశానికి హాజరయేందుకు వెళ్ళారు. ఇండోనేషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో యీ సమావేశానికిఅధ్యక్షతవహిస్తాడు

నిన్ననే కైరోకు వచ్చిన గినియా సమాచారమంత్రి యం. కరారా బంగాలీ కూడా ఇండోనేషియాకు వెళ్ళినవారిలో ఉన్నారు.

ఆఫ్రేషియా దేశాలలోని స్వాతంత్ర్యోద్యమాలకు కావలసిన నిధుల విషయంకూడా యీ సమావేశంలో చర్చిస్తారు.

పశ్చిమ ఇరియా' కాంగో, అల్జీరియా, లావోస్, పాలస్తీనా. ఆఫ్రికాలో జాతివివక్షణ మున్నగు సమస్యలపై కూడా చర్చిస్తారు.

కోయినా ప్రాజెక్టు నుండి విద్యుత్

బొంబాయి నగరానికి సరఫరా

బొంబాయి, ఏప్రిల్ 6

బొంబాయి నగరానికి కొయినా ప్రాజెక్టునుంచి విద్యుత్‌శక్తిని త్వరలోనే సరఫరా చేస్తారని బొంబాయి విద్యుత్‌సంస్థ నిన్న ప్రకటించింది.

అదనంగా కోయి ప్రాజెక్టునుంది విద్యుత్ లభిస్తుండడంవల్ల మొత్తం బొంబాయినగరానికి విద్యుత్‌లభింపచేసే కార్యక్రమాన్ని యీ సంస్థ కొనసాగిస్తుంది

ఇంతవరకు విద్యుత్‌పని భవనాల స్వంతదార్లులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

ఇంతః పూర్వం బొంబాయి నగరానికి తాతాహైడ్రో విద్యుత్‌సంస్థ పోశాపవర్ హౌను విద్యుత్ సరఫరా చేస్తున్నారు.

అల్జీరియాకుస్వయం నిర్ణయాధికారం

తక్షణమే ఇవ్వాలని టిటో, రాజు హసన్‌ల విజ్ఞప్తి

బెల్‌గ్రేడ్ ఏప్రిల్ 6

అల్జీరియా ప్రజలకు తక్షణమే స్వయం నిర్ణయాధికారాన్ని ఇవ్వాలని యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో, మొరాక్కో రాజు హసన్ నిన్న రాబాటిలో సంప్రతింపుల అనంతరం చేసిన సంయుక్త ప్రకటనలో అన్నారు.

ఈ హక్కును అమలుచేయటానికి జరుగుతున్న కృషికి వారుభయులు తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

కాంగో రిపబ్లిక్ స్వతంత్రంగా అభివృద్ధి చెందకుండా సామ్రాజ్యవాదులు కల్పిస్తున్న అవరోధాలను ఖండిస్తూ, ఆంటోయిన్ గిజెంగా ప్రభుత్వాన్ని గుర్తించాలని కోరారు.

టిటో, ఆయనసతీమణిమొరాక్కోలో ఆరు రోజులున్నారు ఇవాళ వీరు స్వదేశం వెళ్ళిపోతారు.

అల్జీరియా సమస్య పరిష్కారానికి మెండీస్ సూచన

పారిస్, ఏప్రిల్ 6

అల్జీరియా స్వయం నిర్ణయ విధానానికి వ్యతిరేకంగా ఉన్న ఛాంద సమితి వాదులపై దుష్ప్రచారం చేస్తున్నందుకు ప్రెంచి ప్రభుత్వాన్ని మాజీరాడికల్ ప్రధాన మంత్రి పెరి మెండీస్ ఫ్రాన్సు నిన్న తీవ్రంగానిరసించారు. ఈ వైఖరి వల్ల తిరుగుబాటు ఉద్యమంలోని మారని వ్యక్తులు లాభం పొందుతున్నారని మెండీస్ ఆరోపించాడు.

స్వయం నిర్ణయ సూత్రం ద్వారా తుది పరిష్కారం జరగబోయేముందు, మిశ్రమప్రభుత్వం ఏర్పాటు చేస్తామనే హామీపై యుద్ధ విరమణ జరగాలని శ్రీ మెండీస్ సూచించారు

తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో భారత ఉద్యోగి అపహరణ

సంఘర్షణలో శ్రీ భట్టాచారికి తుపాకిదెబ్బ తగిలినదట

కలకత్తా, ఏప్రిల్ 5

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో బొనాన్ ।గామంలో పర్యవేక్షణకు బయలుదేరిన భారత పరిశోధకశాఖ అధిపతి లెఫ్టినెంట్ కల్నల్ బట్టాచారిని పాకిస్తాన్ సాయుధ పోలీసులు నిన్న సాయంత్రం ఎత్తుకొనిపోయినట్లు ఇక్కడకు వార్త అందింది.

ఇనస్పెక్టర్ శ్రీ ఘోష్‌తో కలసి, పర్యవేక్షణకు బయలుదేరి వెళ్ళిన వారిరువురిని అరుగురు సాయుధపాక్ పోలీసులుచుట్టముట్టారనీ, యీ సందర్భంలో జరిగిన సంఘర్షణలో శ్రీ భటాచారికి ఒక తుపాకిగుండు దెబ్బకూడా తగిలినట్లు వార్త లందినాయి ఇన్‌స్పెక్టరు ఘోష్ మాత్రం ఎటో తప్పించుకొని గ్రామంలోకి వెళ్ళి, మంది మార్బలంతో భట్టాచారికి సహాయం వెళ్ళేసరికే, వారిని ఎత్తుకొని పాకిస్తాన్‌పోలీసులు తూర్పు పాకిస్తాన్‌లోని జెస్సూర్‌లోకి పారిపోయారు.

ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి భోగట్టాకోసం ఒక భారత ఉన్నతాధికారి సంఘటన స్థలానికి బయలుదేరి వెళ్ళాడు.

కులమత పక్షాలు: ప్రజాసోషలిస్టు వైఖరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ప్రజలకుల మతత్వాలను, భావోద్రేకాలను రాజకీయ ప్రయోజనాల సాధనకు వినియోగించుకోకుండా రాజ్యాంగ రీత్యాను, చట్టరీత్యాను ప్రభుత్వం చర్యలు గైకొనాలనే ప్రజాసోషలిస్టు పార్టీ పాత పంథాలో మార్పేమీలేదని శ్రీ అశోకమెహతా నేడు పునరుద్ఘాటించారు.

ఫర్‌కాబ్యారేజ్ పథకం

ఇండియా, పాకిస్థాన్‌లమధ్య చర్చలకై అయూబ్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

ఫర్‌కాబ్యారేజ్‌పథకం విషయంలో ఇండియా పాకిస్తాన్లమధ్య చర్చలు జరగాలని కోరుతూ పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ భారత ప్రభుత్వానికి ఒకలేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది. ఈ లేఖను న్యూఢిల్లీలోని పాకిస్తాన్ తాత్కాలిక హైకమిషనర్ షాకత్ కామన్వెల్తు వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ గుండేవియాకు నేడు అంద జేశారు.

సర్వోదయ ప్రాశస్త్యం

చమిరియా, ఏప్రిల్ 6

భౌతికమార్గాన ముందుకు నడుస్తూన్న యీ ప్రపంచంలో సర్వోదయ సిద్ధాంత ప్రాశస్త్యాన్ని గుర్తింపజేయటమే తన జీవితలక్ష్యమని ఆచార్య వినోబాభావే నిన్న ఒక సభలో అన్నారు.

వస్త్ర పరిశ్రమలలో ఇటలీ, జపాన్‌లపోటీ

బ్రిటిష్ పారిశ్రామికులకు లండన్ పత్రిక హెచ్చరిక

లండన్, ఏప్రిల్ 5

వస్త్రపరిశ్రమలో బ్రిటన్‌కు ఇటలీ జపాన్‌ల పోటీ అంతకంతకు తీవ్రమౌతున్నదని 'పైనాన్షియల్ టైమ్స్' పత్రిక నేడు హెచ్చరించింది గత సంవత్సరంలో బ్రిటన్‌లోని మిల్లులు దిగుబడి, ఇతర దేశాలలో బ్రిటన్ వస్త్రాల గిరాకీ తగ్గినదని కూడా ఈ పత్రిక పేర్కొన్నది.

మిల్లుల ఉత్పత్తి తగ్గడానికి నిల్వల పాయిని తగ్గించడం ఒక కారణమనీ అయినా ఉత్పత్తి తగ్గింపుకు ఇది తగు కారణంగా ఎక్కువ కాలం ఉండదనీ ఈ పత్రిక పేర్కొన్నది.

గోదుమరవాణా : మాండలికి నిర్బంధాలు తొలగింపు

:(o):

లోకసభలో ఆహార మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

దేశమంతటా స్వేచ్ఛగా గోధుమలను, గోధుమ పదార్థాలను రవాణా చేసుకోటానికి వీలుగా మాండలిక నిర్బంధాలను రద్దు చేయటానికి ప్రభుత్వం నిశ్చయించిందని, సభ్యుల హర్షధ్వానాల మధ్య లోకసభలో ఆహారమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ప్రకటించారు.

"రాబోయేరాబీ పంట సమృద్ధిగా పండటమే దానికి కారణం కేంద్ర రిజర్వులో ఆహార ధాన్యాల నిలవలు సమృద్ధిగా ఉన్నాయి విదేశాలనుంచి భారీగా దిగుమతులు చేసుకోటానికి కార్యక్రమం ఉన్నది దేశంలో గోధుమ ధర స్వల్పంగా ఉన్నది," ఈ కారణాలవల్ల ప్రభుత్వం యీ నిర్ణయం చేసుకొన్నట్లు పాటిల్ వెల్లడించారు.

ఈ సంవత్సరం గోధుమ పంట పుష్కలంగా ఉంటుందని శ్రీపాటిల్ తన ప్రకటనలో అన్నారు

నిర్బంధాలను ఉపసంహరించటంవల్ల గోధుమ ఉత్పత్తిచేసే రాష్ట్రాలలో ధరలు అక్రమంగా పడిపోకుండా, ఉత్పత్తిదారులకు సరసమైన ధర గిట్టుబాటవుతుంది

మాండలిక ఏర్పాట్లవల్ల లోటు రాష్ట్రాలలోని వినియోగదార్లు, తమ అవసరాలను తీర్చుకునేందుకు దిగుమతుల పై ఆధారపడవలసి వచ్చింది. ఈ నిర్బంధాలను తొలగించడవల్ల వారికి కావలసిన గోధుమను తెప్పించుకోడానికి వీలేర్పడింది అని శ్రీ పాటిల్ అన్నారు.

బియ్యం రవాణాపై కూడా నిర్బంధాలు తొలగిస్తారా అని ప్రశ్నించగా, ఇదివరకన్నాబియ్యం పరిస్థితిఇప్పుడు మెరుగుగా ఉన్నదనీ, పరిస్థితి ఇలాగ ఉంటే నిర్బంధాలను తొలగించే అవకాశమున్నదని అన్నారు

గోధుమ విషయాన్ని ప్రస్తావించి, కేంద్ర రిజర్వులో గోధుమ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయనీ, దేశంలోని ఏప్రాంతానికైనా ఎంత గోధుమ కావలసివస్తే అంత పంపించగలమనీ అన్నారు.

బెన్‌బెల్లాకు విముక్తి

డిగాలీకి మొరాక్కో రాజు విజ్ఞప్తి

పారిస్, ఏప్రిల్ 5

ప్రస్తుతం నిర్బంధంలో ఉన్న అల్జీరియా తిరుగుబాటు నాయకుడయిన బెన్‌బెల్లాను, ఆయన అనుయాయులను వెంటనే విముక్తి చెందించాలని మొరాక్కో రాజు కోరినట్లు మాజీ మొరాక్కో ప్రధాని మొరాక్కో రాజు సంచార రాయబారి అయిన అహ్మద్ బాలాఫ్రెజ్ నిన్న అన్నాడు అధ్యక్షుడు డిగాలీతో సంప్రతించిన తరువాత అహ్మద్‌బాలాఫ్రెజ్ యీ విషయాన్ని వెల్లడించారు ఈ విషయాన్ని జనరల్‌డిగాలీ పరిశీలిస్తానని అన్నట్లు చెప్పారు.

ప్రమాణ స్వీకారం చేయనివారి క్షమార్పణ

బీహార్ ముఖ్యమంత్రి ఆదేశం

పాట్నా, ఏప్రిల్ 5

నిన్నటిదినం ప్రమాణ స్వీకారం చేయ నిరాకరించిన ఒక మంత్రి, నల్గురు ఉపమంత్రులు రెండు రోజులలోగా గవర్నరుకు, ముఖ్యమంత్రికి క్షమాపణ పత్రాలు సమర్పించుకోవలెనని బీహార్ ముఖ్య మంత్రి శ్రీ వినోదానందఝా నేడు సూచించారు

రెండు రోజులలో వారు క్షమార్పణ చెప్పకోనివో యే పదవికి గూడా వారి పేర్లు పరిశీలించేదే లేదని శ్రీ ఝా హెచ్చరించారు కాంగ్రెసు కార్యదర్శి సలహా మీదనే శ్రీ ఝా పై విధంగా ఆదేశించినట్లు తెలుస్తోంది.

క్షమాపణ సమర్పణ

తాజావార్తలను బట్టి, మహేష్ ప్రసాద్ సిన్హావర్గం మంత్రి మండలిలో చేర నిరాకరించటంవల్ల ఏర్పడిన ప్రతిష్టంభన తొలగి పోయినట్లే కనుపిస్తుంది.

ప్రమాణ స్వీకారం చేయటానికి నిరాకరించిన 4 గురు క్రొత్త ఉపమంత్రులు, ఒక మంత్రి ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద ఝాకు క్షమాపణ చెప్పినట్లు తెలుస్తున్నది.

అధిష్ఠానవర్గం యీ పరిణామం పట్ల తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

సూడాన్‌కు బ్రిటిష్ సైనిక బహూకరణలు

లండన్, ఏప్రిల్ 5

బ్రిటిష్ ప్రభుత్వం బహుమతిగా యివ్వనెంచిన సైనిక విమానాన్ని, ఆయుధ శకటాలు, స్కాట్ శకటాలను స్వీకరించుటకు సూడాన్ ప్రభుత్వం అంగీకరించినట్లు బ్రిటిష్ విదేశాంగశాఖ వివరణకర్త నేడు ప్రకటించాడు.

గత మాసంలో సూడాన్ సర్వసైన్యాధ్యక్షుడు మేజర్ జనరల్ హుస్సేన్ బషీర్ నాసర్ బ్రిటన్‌లో పర్యటించిన సందర్భంలో బ్రిటిష్ ప్రభుత్వం వీటిని బహుకరింపదలచినట్లు తెలిపింది.

హైదరాబాద్, ఏప్రిల్ 5

పాకి పనివారిమధ్య ఈ మధ్యాహ్నం జరిగిన పోట్లాటలో 8 మంది గాయపడ్డారు వారిని ఉస్మానియా వైద్యాలయంలో చేర్చారు.

పాహ్ ఇనాయత్‌గంజ్ పోలీసులు ఈ విషయమై దర్యాప్తు చేస్తున్నారు.

ఆకాశవాణి

శనివారం ఏప్రిల్, 8

హైదరాబాద్-ఎ

(405 4 మీ)

ఉ॥ 6.30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తెలుగులో వార్తలు 7.15 విజయవాడవలె, 7.45 సంగీత శకలు, 8–00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలోవార్తలు, 8-30 బృందగానం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00పనితావాణి(విజయవాడ నుండి రిలే), 1-30 లలిత్ సంగీత్, 1-50 తెలుగులో వార్తలు, 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉర్దూలో వార్తలు, 2-20 తుమ్రీ, దాద్రా, 2-30 వాతావరణ సూచన, ।పసార సమాప్తి, 3 45 బాలానందం, చిన్న పిల్లల కార్యక్రమము, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6-15 'నగరవాణి' సంగీత రూపకము, 7.00 తెలుగులో వార్తలు, 7-15 ఘజల్ 7.30 ప్రసంగము (విజయవాడనుండి రిలే), 7-45 ప్రసంగము (ఉర్దూ), 7.55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8 00 20శతాబ్దపు సవలసాహిత్య (ఆంగ్ల ప్రసంగం), 8-15 శంకరరావు (వేణువు), 8.30రేడియో న్యూస్ రిలే, 8-40 విరామసంగీతం, 8.45 నేటి ప్రసంగం, 9-00 ఆంగ్ల మునవార్తలు, 9.15ఉర్దూలోవార్తలు, 9 30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 1-00వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(49 02 మీ)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ-వలె, 8-45 ప్రసార సమాప్తి

(80 86 మీ)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ-వలె, 2-00మారెళ్ళ కేశవరావు (వయొలిన్) 4-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి 3-45హైదరాబాద్ ఎ-వలె, 2-15 ప్రసార సమాప్తి.

(60.12 మీ)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ-వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగులో వార్తలు 7-25 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాద్ ఎ-వలె, 7-45 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 755 హైదరాబాద్ ఎ-వలె, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 నాటిక (విజయవాడ నుండి రిలే), 9-30హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని, 7 00 తెలుగులో వార్తలు, 7-15 బ్యాండు వాద్యం, 8-00 ఆంగ్లంలో వార్తలు, 8-15 హిందీలో వార్తలు, 8-30 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-30 లలిత సంగీతం, 1-50 తెలుగులో వార్తలు, 2-00 బొమ్మరిల్లు, 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థాని

తృతీయ ప్రణాళిక ప్రారంభోత్సవం

కర్నూలు, ఏప్రిల్ 4

నూతన ప్రణాళిక ప్రారంభోత్సవ సందర్భమున కర్నూలు బస్సు స్టాండులో జిల్లా కలెక్టరు శ్రీ జి నారాయణశెట్టి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది ద్వితీయ ప్రణాళికా కాలంలో దేశం సాధించిన కార్యక్రమాలు, తృతియ ప్రణాళికలో చేయనున్న కార్యక్రమములను గురించి శ్రీయుత పాలాది రామయ్య (కర్నూలు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు) రఘురామిరెడ్డి (పంచాయితీ సమితి అధ్యక్షులు) డి వి సుబ్బా శాస్త్రి యం యల్.సి., యీ. అయ్యపరెడ్డి యం యల్. ఏ. మాట్లాడారు.

సమావేశానంతరం వినోద కార్యక్రమాలు జరిగాయి.

గోవన్న పాలెంలో యువకర్షకోత్సవాలు

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, ఏప్రిల్ 5

గోవన్నపాలెం గ్రామసేవక్ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో గత 28 29 తేదీల్లో యువజనోత్సవాలు జరిగాయి దెందూలూరు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జునరావుగారు ప్రారంభోత్సవం చేశారు. తర్వాత రైతు యువకుల వ్యక్తిగత సాధనలకు సంబంధించిన ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ తమ హక్కులు ఏమిటో బాధ్యతలు ఏమిటో స్పష్టంగా గమనించాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ పి. వై చింతామణి గారు "రైతు యువకులు కష్టపడి పనిచేస్తు, నీతి నిజాయితీలకు నిలబడాలి" అని ఉద్బోధించారు శ్రీ జె. రామకృష్ణారావుగారు యువకర్షక క్లబ్బుల కార్యకలాపాలను గురించి నివేదిక చదివారు.

29 వ తేదీ నాటి సభకు శ్రీ బి ఆర్. వెంకట్రామ్‌గారు అధ్యక్షత వహించారు. "యువకర్షక క్లబ్బులు భారతదేశాన్ని బాగుచేసిదిగానుండాలి ఇతర దేశాలకు అనుకరించ రాదు" అన్నారు. భారత దేశ భవిష్యత్తు యువజనులను తీర్చిదిద్దే ఇలాంటి క్లబ్‌ల మీదనే ఆధారపడి వుందన్నారు. శ్రీమతి కమలా వెంకట్రాం అటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. చక్కటి పద్ధతుల్లో నిర్వహించబడుతున్నందుకు రంగాపురం యువకర్షక క్లబ్ ప్రథమ బహుమతి పొందింది. గోవన్నపాలెం లోని క్లబ్‌వారు ఆటల్లో అందరికంటే ఎక్కువ పాయింట్స్ పొంది, "రోటరీ డస్టరీ బహుమతి పొందారు.

వైజ్ఞానిక ప్రదర్శనాలు కూడా జరిగాయి. ఈ క్లబ్‌లకు సంబంధించిన 40 మంది రైతు యువకులు సామర్లకోట, ఆనకాపల్లి, విశాఖపట్నం ప్రాంతాలలో పర్యటించి వచ్చారు.

నెల్లికుదురు విభాగం ఉపాధ్యాయసంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

తొర్రూరు, ఏప్రిల్ 6

వరంగల్లు జిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ కె జగదీశ్వరరావు అధ్యక్షతను నెల్లికుదురు విభాగ ఉపాధ్యాయ సంఘం సమావేశం గత ఆదివారం జరిగి యీ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీ యల్. యస్. శాస్త్రి అధ్యక్షులు శ్రీ జి. రామానుజాచారి ఉపాధ్యక్షులు శ్రీ డి. రాజారాం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సంజీవరాజు సహాయకార్యదర్శి శ్రీ యం. నీలయ్య సహాయ కార్యదర్శి మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

మహబూబ్‌నగర్ పాఠశాల ఉత్సవాలు

మహబూబ్‌నగర్. 4

స్థానికబహుళార సాధక ఉన్నత పాఠశాల దినోత్సవం గత వారం జిల్లా కలెక్టరు శ్రీ సయ్యద్ ఖాజా మహబూబ్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది.

పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుమారి శారదాదేవి వార్షిక నివేదికను సమర్పిస్తూ పాఠశాలలో నిస్వార్థసాయక సాముదాయక క్షేత్రంలో జపాన్ పద్ధతిలో వరినిపండించటం జరుగుతోందని అన్నారు. ప్రజలు విరివిగా విరాళాలు ఒసగి పాఠశాల అభివృద్ధికి తోడ్పడవలసిందని కూడా వారు విజ్ఞప్తి చేశారు.

వివిధ రంగాల్లో పాఠశాల సాధించిన అభివృద్ధిని కలెక్టరు ప్రశంసించారు.

మంచి వ్యాయామాల వల విద్యార్థులు దేహదారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, వ్యాయామ సౌకర్యాలు కల్పించటానికి ప్రజలు తోడ్పడాలని కూడా ఆయనఅన్నారు పాఠశాల అభివృద్ధికి కుమారి శారదాదేవి చేస్తున్న కృషిని కూడా వారు ప్రశంసించారు.

ఏలూరులో హెల్త్ మ్యూజియం

ప్రభుత్వానికి జిల్లా పరిషత్తు సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, ఏప్రియల్ 5

వైద్య, విద్యా, ప్రజారోగ్య, సాంఘిక సంక్షేమ శాఖలకు చెందిన సాయీ సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్ శ్రీ వై. యమ్ సర్దార్‌ఖాన్ గారి అధ్యక్షతను సమావేశమై క్రింది తీర్మానాలు చేశారు:

జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో హెల్త్ మ్యూజియమ్‌ను నిర్మించడానికి అంగీకరించినట్లయితే దానికి కావలసిన నిధులను ప్రోగు చేయడానికి నిర్ణయించబడింది.

రాష్ట్ర ప్రభుత్వ అంగీకారం పొందిన పిమ్మట, రాష్ట్ర బాలల సంక్షేమ నిధికి రు 1116లు విరాళం ఇవ్వడానికి అంగీకరించబడింది.

ప్రతి సంవత్సరం మంజూరు చేయడానికి బదులు శాశ్వతంగా అగ్రద్రు గ్రామంలోవున్న జిల్లా పరిషత్ ఆయుర్వేద వైద్య కేంద్రానికి ఒక వైద్య శాఖాధికారి, మెటర్‌నటీ అసిస్టెంట్, ఒక కాంపౌండరు, మేల్ నర్సు పోస్టులను మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వానికి అభ్యర్థించడానికి నిర్ణయించబడింది

నాన్ సమితి ఏరియాలోవున్నటువంటి గ్రామీణ జిల్లా పరిషత్ ఆసుపత్రులను 1961-62 సంవత్సరంలో శాశ్వత ఆసుపత్రులుగా మార్చడానికి నిర్ణయించబడింది.

దీనికి అదనంగా అయ్యేరు 50 వేలను ప్రభుత్వాన్ని మంజూరు చేయవలసిందిగా అభ్యర్థించడం.

పాలకోడూరులో వున్న మెటర్‌నటీ పిల్లల సంక్షేమ కేంద్రాన్ని పండితవల్లూరుకు మార్చడం.

కొణితవాడలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాలన్న నిర్ణయం ఇంతటితో ఆపు చేయడమైనది.

అచంటలోవున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనానికి అయ్యే ఖర్చు రూ 73 వేల రూపాయలలో మూడోవంతు మంజూరు చెయవలసిందిగా రాష్ట్ర విద్యా శాఖాధికారిని కోరడం.

20 వేల రూపాయల వ్యయంతో తీపర్రు గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి సగం ధనం జిల్లా పరిషత్ మంజూరు చేయమని కోరడం.

కొప్పూరు సమితి ఎలూరులోవున్న ఉపాధ్యాయులకు ఇవ్వవలసివున్న జీతాల నిమిత్తం ప్రభుత్వ అనుమతితో రూ 50,000లు ఇవ్వడానికి,

ఇప్పుడున్న జీపువ్యానుకాక, మరో రెండు జీపులను జిల్లా పరిషత్ నిమిత్తం కొనుగోలు చేయడానికి నిర్ణయించబడింది

తాడేపల్లి గూడెం రోజు వారీ మార్కెటు, వారం వారం జరిగే మార్కెట్టు సందర్భంలో పన్నులు వసూలు వేలం పాటను పాడడానికి ఎవ్వరూ ముందుకు రానందున, ఏప్రియల్ 1వ తేదీ నుండి జిల్లా పరిషత్ స్వయంగా పన్నులు వసూలు చేయడానికి నిర్ణయించబడింది.

సీతారామ కల్యాణ మహోత్సవములు

కాకినాడ, మార్చి 6

కాకినాడలో, జరిగిన, శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవ సందర్భంగా, ఆయదు రోజులపాటు, 10 సం॥రముల వయస్సుగల బాలికలు, పుంగతాయారు, సుబ్బలక్ష్మి, రత్నకుమారి, భక్త కబీరు బుర్రకథచెప్పి, ప్రేక్షకులను తన్మయుల్ని చేసారు. యీ బుర్రకథ నిమ్మకాయల వారి వీధిలోనూ, గాంధీ నగరంలోనూ, సూర్యనారాయణ పురంలోనూ, దగుమర్తివారి వీదిలోనూ సర్వవరంలోనూ, చెప్పబడింది. (స్వ. వి.)

ముస్నూరుకాపు యువకమండలి

నూతనకార్యవర్గ ఎన్నిక

హైదరాబాదు, ఏప్రిల్ 6

ముస్నూరు కాపుయువకమండలి 1961-62 సంవత్సరమునకై ఎన్నికలు జరిగినవి. ఇందులో క్రిందివారు ఎన్నికైనారు.

శ్రీ పల్లె రాములు అధ్యక్షులు శ్రీ టంగుటూరి అంజయ్య ఉపాధ్యక్షులు శ్రీ అడిగెలరఘువీరచంద్ర శ్రీ మార్కాండేయశ్రీ భూపతి నర్సింహారావు (ప్రధానకార్యదర్శి) శ్రీ పుంజరిశ్యాంనారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ భిరం సుదర్శన్ కార్యాలయ కార్యదర్శి శ్రీ సాయిరపు నర్సింగ్‌రావు కోశాధిపతి మరియు 11 గురు కార్యనిర్వాహక సభ్యులుకూడా ఎన్నుకోబడిరి.

హైదరాబాదు, ఏప్రిల్ 6

రాజమండ్రి వాస్తవ్యులు శ్రీకస్తూరి సుబ్బారావు సంగీత సాహిత్యాలగురించి ఏప్రిల్ 9 సి హాయంకాలం 5.30 గంటలకు శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషా నిలయంలో సోదాహరణ ప్రసంగం చేస్తారు.

ఉద్యోగాలు

సాధారణ పరిపాలనశాఖ

జిల్లా సెషన్సుజడ్జీ (గ్రేడ్ 2). శ్రీ మందగిరి వెంకటరావును ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయశాఖలో జూన్ 27వ తేదినుండి జిల్లాసెషన్సు జడ్జీ (గ్రేడ్ 2, కేటగిరి 1) గా నియమించారు.

ఈ పదవిలోఉన్న శ్రీ షఫ్రుద్దీన్ అహమ్మద్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపుజడ్జీగా నియమించారు.

న్యాయశాఖ

న్యాయశాఖలోని అసిస్టెంటు కార్యదర్శి శ్రీ ఎ. హెచ్. సిద్దిక్కీకి ఈనెల 12వ తేదినుండి 50రోజుల సెలవును మంజూరు చేశారు.

ప్రజారోగ్యశాఖ

వరంగల్‌జిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి. ఆర్. మారుతీరావుకు ఈ నెల మూడవ తేది నుండి 30 రోజుల సెలవు మంజూరు చేశారు.

ఈ కాలంలో ఈ పదవిని వరంగల్ ప్రాంత బలవర్ధక్ ఆహార ఆరోగ్య శాఖాధికారి తన పదవితో పాటు నిర్వహిస్తారు.

కరీంనగర్, పాఠశాల ఆరోగ్య కేంద్రంలోని మహిళా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కుమారి విమిలా ముత్తయ్య రాజీనామాను ప్రభుత్వం అంగీకరించింది.

నెల్లూరు జిల్లా ప్రజారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎ. నరసింహులునాయుడిని కర్నూలు ప్రాంతంలో ప్రజారోగ్య శాఖ అసిస్టెంటు డైరెక్టర్‌గా నియమించారు.

నెల్లూరు పురపాలక సంఘ ప్రజారోగ్య శాఖాధికారి తాత్కాలికంగా జిల్లా ఆరోగ్య శాఖాధికారి విధులను నిర్వహిస్తారు.

వైద్యశాఖ :

డాక్టర్ ఎన్. ఉమామహేశ్వరరావును కర్నూలు వైద్యకళాశాలలో క్రియాశాస్త్ర అధ్యాపకుడుగా నియమించారు.

మత్స్యశాఖ:

హైదరాబాద్ మత్స్యశాఖ ఆసిస్టెంటు డైరెక్టర్ శ్రీ ఎమ్. ఎమ్ మాహూఖాన్‌ను పడంగల్‌కు బదిలీ చేశారు. ఈ పదవిలోనున్న శ్రీ ఎన్. అమీరుద్దీన్ హుస్సేన్‌ను కరీంనగరుకు బదిలీ చేశారు.

ఈ పదవిలోఉన్న శ్రీ సయ్యద్ మహమ్మద్‌ను హుస్సేన్ సాగర్‌కు శ్రీ షాహ్ ఖాన్ స్థానానికి బదిలీ చేశారు.

పశు సంరక్షణశాఖ:

ఆంధ్రప్రదేశ్ గొఱ్ఱెల, మేకల అభివృద్ధి శాఖాధికారి తన విధులతో బాటు, ఆంధ్రప్రదేశ్ పశుపోషాధికారి విధులను కూడా నిర్వహిస్తారు.

వ్యవసాయ శాఖ

పెద్దాపాళ్యంలోని "టర్ మెరిక్" పరిశోధనాధికారి శ్రీ ఎస్. సంగమేశ్వర శర్మకు ఈ నెల ఒకటవ తేది నుండి 61 రోజుల సెలవును మంజూరు చేశారు.

ఆయన అసిస్టెంటు శ్రీ డి. కృష్ణమూర్తి, అయన విధులను తాత్కాలికంగా నిర్వహిస్తారు.

పంటల పరిశోధనా నిపుణులు శ్రీయుతులు ఎమ్. ఎస్. పావర్, ఎల్. జి. కులకర్ణీలను వ్యవసాయ పరిశోధన డిప్యూటీ డైరెక్టర్లుగా నియమించారు.

చెఱకుపంట నిపుణుడు శ్రీ ఎస్ వి. మోహన్‌రావును వ్యవసాయ పరిశోధన డిప్యూటీ డైరెక్టర్ (ప్రోబేషన్)గా శ్రీ కులకర్ణిస్థానే నియమించారు.

బాలుల మానసిక వికాస సాధన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

చిన్నపిల్లలు రచించిన చిత్రపటాల ప్రదర్శనశాలకు శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ చిత్రలిఖిత పోటీలో గెలుపొందిన 104 మంది పిలలకు కూడా ఆమె బహుమతులను పంచిపెట్టారు

ప్రఖ్యాత "కార్టూన్ చిత్రకారుడు శ్రీ శంకర్ ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

పోటీలలో పాల్గొన్న పిల్లలు రచించిన 5 వేల చిత్రాలను ఈ ప్రదర్శనశాలలో ఉంచారు

ఈ పోటీలలో గెలుపొందినవారికి బంగారు, వెండిపతకాలు ఆటవస్తువులు, చిత్రలిఖిత పరికరాలు మొదలగువాటిని బహూకరించారు

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ పిల్లలలో సృజనాత్మక శక్తిని పెంపొందించి, మానసిక వికాసాన్ని కలిగించేందుకు చిత్రలిఖితం ఉపయోగకారి కాగలదని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

పురపాలకోన్నత పాఠశాల

41 వార్షికోత్సవం

నరసరావుపేట, ఏప్రిల్ 6

స్థానిక పురపాలకోన్నత పాఠశాల తదను బంధములైన సారస్వత సంఘ నాగేశ్వర రాయపేట మందిరముల 41 వ వార్షికోత్సవము మార్చి 30, 31 వ తేదీలలో వైభవంగా జరిగినది.

పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ యస్. పి ఆంజనేయులు, బి యే యల్. టి బాతియ పతాకను ఆవిష్కరించారు. యీ సందర్భమున జరిగిన సభలో శ్రీ జటావల్లభుల పురుషోత్తం, యం ఎ (యస్. ఆర్. ఆర్. ఆండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల, విజయవాడ) శ్రీ మన్నవ గిరిధరరావు, యమ్ ఎ. వరుసగా హైందవ సంస్కృతి, విద్య-దాని పరమార్థములను గురించి ఉపన్యసించారు.

తదుపరి పాఠశాల బాల బాలికలచే, బుర్రకథ, నాట్య ప్రదర్శనము, "నిజం చెబితే నమ్మరు" అను నాటికలు, ప్రదర్శించబడినవి.

రెండవ రోజు జరిగిన సభకు శ్రీ వావిలాల సోమయాజులు (హంపూ కళాశాల, గుంటూరు) గారు అధ్యక్షత వహించారు.

శ్రీ యస్. సి. ఆంజనేయులు పాఠశాల వార్షిక నివేదికను చదివారు.

శ్రీ ఐ శేషగిరిశర్మ, శ్రీ గండ్రకోట హనుమంతరావుగార్లు వరుసగా నాగేశ్వరాయ పఠన మందిర నివేదిక, యస్. సి సి. అండ్ ఎ. సి. సి. స్కౌట్, రెడ్‌క్రాస్, నివేదికలను చదివారు.

వార్షికోత్సవ సందర్భంలో నిర్వహింపబడిన వివిధ పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు శ్రీ కె కాశీరామరావు (మున్సిపల్ కౌన్సిలర్) బహుమతులు ప్రదానం చేశారు.

తదుపరి పాఠశాల బాల, బాలికలచే, నాట్య ప్రదర్శనము, "ఆత్మార్పణ," నాటిక ప్రదర్శన జరిగినవి

బహిరంగ సభలకు, వైజ్ఞానిక ప్రదర్శనములకు అనేక మంది ప్రజలు హాజరైనారు.

నాటక శిక్షణ తరగతులు

శ్రీ జగ్గయ్యచే ప్రారంభం

నరసరావుపేట, ఏప్రిల్ 6

స్థానిక "కేసరి ఆర్టు థియేటరు" వారి ఆధ్వర్యాన ప్రారంభించిన నాటక శిక్షణ తరగతులకు ప్రముఖ సినీనటుడు శ్రీ కె. జగ్గయ్య ప్రారంభోత్సవము చేశారు.

క. శే. శ్రీ బెల్లంకొండ సుబ్బారావుగారి చిత్రపటాన్ని శ్రీ జగ్గయ్య ఆవిష్కరించి భక్తి శ్రద్ధాంజలులు సమర్పించారు.

"కేసరి ఆర్టు థియేటరు" నిర్వాహకులు శ్రీ పోలూరి లక్ష్మీకాంతారావు యీ సందర్భంలో హాజరైన నటులకు శ్రీ జగ్గయ్యకు కృతజ్ఞతాభి వందనములు తెలియజేశారు. (స్వ వి)

'భార్యా భర్తలు' దర్శక నిర్మాతలకు విందు

నవయుగ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సుచే

విజయవాడ, ఏప్రిల్ 6

'భార్యా భర్తలు' తెలుగు చిత్ర నిర్మాత శ్రీ ఎ. వి సుబ్బారావు, దర్శకుడు శ్రీ ప్రత్యగాత్మ ఇక్కడికి విచ్చేసిన సందర్భంలో స్థానిక నవయుగ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సువారి గౌరవార్థం ఫిలింఛేంబరు భవనంలో సోమవారం సాయంకాలం తేనీటి విందు ఏర్పాటు చేశారు.

ఫిలిం చేంబరు అధ్యక్షుడు శ్రీ వి. గిరిజాప్రసాద్ సభకు అధ్యక్షత వహించారు.

'ఆంధ్రజ్యోతి' సంపాదకుడు శ్రీ నార్ల వెంకటేశ్వర్రావు, 'ఆంధ్రప్రభ' సంపాదకుడు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య, 'విశాలాంధ్ర' సంపాదకుడు శ్రీ కాటగడ్డ రాజగోపాలరావు మున్నగువారు ప్రసంగించారు. నూతన నటీనటులను చిత్రంలో ప్రవేశపెట్టి, నూతన ఫక్కీలో చిత్రాన్ని నిర్మించినందుకు వీరు దర్శకుడిని, నిర్మాతను అభినందించారు.

దర్శకుడు శ్రీ ప్రత్యగాత్మ నవయుగ ఫిలిం డిస్ట్రిబ్యూటర్లు తమకు చేసిన గౌరవానికి కృతజ్ఞతలు తెలియచేశారు.

'నవయుగ' మేనేజరు శ్రీ కాటగడ్డ నరసయ్య వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

సిబ్బందికి పండుగ బుంబోల మంజూరు

ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 5

ఇప్పుడు పండగ సమయం కాకపోయినా, తనసిబ్బందికి పండుగ అప్పులివ్వటానికి ఉస్మానియా విద్యాలయం నిశ్చయించింది.

నెల జీతం రూ॥ 200 మించని నాన్ గడిటెడ్ ఉద్యోగులందరికీ ఇప్పుడు పండుగ అప్పు ఇస్తారు.

దీని ప్రకారం నెల జీతం 49 రూపాయలకు మించని వారికి 30 రూపాయలను నెల జీతం 50-149 మధ్యగల వారికి 60 రూపాయలను, నెల జీతం 150 - 200 మధ్యగల వారికి 75 రూపాయలను అప్పుగా ఇస్తారు.

విశ్వవిద్యాలయం ఈ అప్పును ఆరు నెలలలో వంతుల మేరకు ఉద్యోగులనుండి రాబట్టుకోవచ్చు.

పెనుమంట్రలో మహిళా సంక్షేమ శిక్షణ కేంద్రం

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 5

అత్తిలి బ్లాక్ పంచాయతీ సమితి ఆధ్వర్యాన పెనుమంట్ర గ్రామంలో మూడు రోజులు నిర్వహించిన మహిళా శిక్షణ కేంద్రాన్ని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ సర్దార్ ఖాన్ సతీమణి ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టరు అధ్యక్షత వహించారు

ఈ సందర్భంలోనే కుట్టు పని, దుస్తులు తయారీ, అల్లిక పనులలో శిక్షణ యిచ్చే కేంద్రానికికూడా కలెక్టరు గారు ప్రారంభోత్సవం జేశారు.

గృహిణిగా కుటుంబంలోను, సమాజంలోని సభ్యురాలుగా సంఘంలోను స్త్రీల పాత్రను వివరించి, సమాజం అంతటి ఆర్థిక వైజ్ఞానిక అభ్యున్నతికి స్త్రీలు యితోధికంగా కృషి చేయాలని శ్రీ సర్దార్ ఖాన్ కోరారు.

ఏలూరు మహిళా సహాయక సంక్షేమశాఖాధికారిణి శ్రీమతి జానకీదేవి జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి సుబ్రహ్మణ్యేశ్వరి, మిస్ బ్రహ్మావతి, అత్తిలిసమితి అధ్యక్షుడు శ్రీ దాట్ల వెంకటనరసరాజుగారలు గూడా సభలో ప్రసంగించారు.

బుట్టాయగూడెంలో గిరిజన వారోత్సవం

బుట్టాయగూడెంలో యిటీవల జరిగిన గిరిజన వారోత్సవాలకు జిల్లా కలెక్టరు శ్రీ సర్దార్‌ఖాన్ అధ్యక్షత వహిస్తూ గిరిజన సంక్షేమానికి ఎల్లవేళలా తత్పరులని కోరారు కలెక్టరుగారు యీ సందర్భంలో పటప్రదర్శనాన్ని గూడా ప్రారంభించారు

గిరిజన వారోత్సవాలు సందర్భంగా దొరమామిడి, కొమ్ముగూడెం తెర్లంవారిగూడెం, అంతర్వేదిగూడెం, పంచాలిసింటు, దుర్గిగూడెంలలో జరిగాయి. కొండరెడు, కోయలు, చెంచులు, పనుకబడిన గిరిజన ప్రాంతీయుల అభివృద్ధి ప్రచారానికై యీ వారోత్సవ కార్యక్రమం ఉద్దేశింపబడింది.

గిరిజన సంక్షేమ పథకంక్రింద పశ్చిమ గోదావరి ఏజన్సీ ప్రాంతంలో 9 పాఠశాలలుప్రారంభించినట్లున్నా గిరిజన ప్రాంతాలను మాగాణి ప్రాంతాలలో కలిపేందుకు ఐదు రోడ్డు నిర్మించినట్లు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ టి. అంకయ్య వివరించారు.

మహబూబాబాద్ పంచాయతి సమితి

శ్రీ రావూరి వీరయ్య అధ్యక్షుడుగా ఎన్నిక

మహబూబాబాద్, ఏప్రిల్ 5

మహబూబాబాదు పంచాయితి సమితి అధ్యక్షుడుగా శ్రీ రావూరి వీరయ్యను నిన్న తిరిగి ఎన్నుకొన్నారు. ఈ సమావేశానికి రెవిన్యూ డివిజనలు అధికారి శ్రీ యస్. యం. హాది బకేరి అధ్యక్షత వహించారు. 46 మంది సభ్యులకు 23 గురు హాజరయినారు.

తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ జి. మల్లిఖార్జున్ చే సభ్యత్వం రద్దుచేయబడిన 10 మంది సభ్యులు ఎన్నికల్లో పాల్గొనకూడదని అధ్యక్షుడు ఇచ్చిన రూలింగుకు నిరసనగా మిగిలిన 23 మంది సభ్యులు సభ నుంచి నిష్క్రమించారు.

పాకిస్తాన్, చైనా సంభాషణల సమస్య

రావల్పిండి, ఏప్రిల్ 6

పాకిస్తాన్-చైనాసరిహద్దు సంభాషణలకు ప్రతినిధులను పంపేదాక వ్యవహారం రాలేదని పాకిస్తాన్ అధ్యక్షుడు నిన్నటిదినం యిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారుతూ అన్నారు.

పాకిస్తాన్‌లో రాజకీయ పక్షాలను నిషేధిస్తారా అని అడిగిన వేరొకప్రశ్నకు జవాబుచెబుతూ, గతంలో రాజకీయ నాయకులుచేసిన తప్పు దాస్తేతాను చేయబోవటం లేదనీ, ఆయనా యీవిషయమంతా ఎన్నికానంతం ఏర్పడే ప్రభుత్వం చూసుకోవలసినదనీ అన్నారు.

తోటపల్లి గూడూరు పంచాయితీ సమితి ప్రగతి

తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 4

పెంటపాలెం గ్రామంలో సహకార పద్ధతిపై చేతితో కాగితం తయారుచేసే పరిశ్రమను నెలకొల్పే పథకాన్ని ఆంధ్రప్రదేశ్ బాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వారు ఆమోదించారు. సహకార పద్ధతులపై ఈ పారిశ్రామిక సంఘం రిజిష్టరైంతర్వాత దీనికి బోర్డు వారు రు. 17 500 లు విరాళంగానూ, రు. 20,500 లు ఋణంగానూ మంజూరు చేస్తారు. ఇదే గ్రామంలోని చిన్న చెరుకూరులో 'డి' తరగతి సబ్సిడీ పరిశ్రమను నెలకొల్పడానికి బోర్డు వారు మరో రు. 500 ల విరాళం మంజూరు చేశారు.

గ్రామీణ పారిశ్రామికీకరణను సాధించడానికి తోటపల్లిగూడూరు పంచాయితీ సమితి వారు నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలు సఫలీకృతమౌతున్నాయి. చిన్న చెరుకూరులో రు. 18,000 వ్యయంతో వడ్రంగులకు కమ్మరులకు సర్వీసింగు సౌకర్యాలు కల్పించడానికి సాధారణ సౌకర్యకేంద్రం నెలకొల్పబడింది ఈ కేంద్రం ఇప్పుడు ఫర్నీచరును తయారు చేసి ఇతర స్థలాలకు పంపడానికి సిద్ధంగా ఉన్నది. గ్రామీణవృత్తి పనివారికి శిక్షణఇచ్చే కార్యక్రమం కూడా విజయవంతంగా కొనసాగుతోంది దర్జీ పనిలో శిక్షణ పొందిన తరువాత స్థానిక హరిజనుడు ఒక కుట్టు మిషన్ను పొంది ప్రస్తుతం రోజుకు రెండు మూడు రూపాయల దాకా సంపాదించుకుంటున్నాడు ఫీచు పరిశ్రమలో శిక్షణ పొందిన మారోక వ్యక్తికి ప్రభుత్వోద్యోగం లభించిన నెలకు రు. 80 లు సంపాదించుకుంటున్నాడు. మామూలుగా వ్యవసాయపు పనులు లేని కాలంలో వృధాకాలయాపన చేస్తుండే వ్యవసాయ కూలీలకు మూతుకూరు దంపుడు బియ్యం సహకార కేంద్రంలో కావలసినంత పని లభిస్తున్నది.

ఈ సమితిలో శిక్షణ పొంది పైకి వస్తున్న వారందరూ దాదాపుగా వెనుకబడిన జాతుల వారు, హరిజనులే. నెల్లూరులోని ప్రాంతీయ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన ఈ సమితికి చెందిన వారు ఎనమండుగురూ వెనుకబడిన వర్గాలకు చెందిన వారే. భునాది, హరిజన స్త్రీలు 60 మంది చెన్నపట్లి పాలెంలో నవారు నేతతో శిక్షణ పొందారు. వెంకన పాలెంలో మరో 10 మంది మానాది స్త్రీలు తుంగచాపల నేతలో శిక్షణ పొందారు.

ఈ బ్లాకుకు 1959 మార్చి 10 న శ్రీ దామోదరం సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు. 1959 నవంబరు 1 న ఇది పంచాయతీ సమితిగా మారింది. తోటపల్లిగూడూరు పంచాయితీ సమితి 120 చదరపు మైళ్ళ వైశాల్యం గలిగి ఉంది. ఇందులో 60,000 ల జనాభా గల 38 గ్రామాలు, 51 పల్లెలుఉన్నాయి. పంచాయితీ సమితి ప్రధాన కేంద్రమైన తోటపల్లి గూడూరు నెల్లూరుకు 10 మైళ్ళ దూరంలో ఉంది.

వ్యవసాయ పశు సంపద రంగాల్లో ఈ బ్లాకు తగు విధంగా ప్రగతిని సాధించింది. ఈ సంవత్సరం సమితి 7 ఒంగోలు జాతి ఎడ్లను 4 ముర్రాజాతి గేదెలను పంచి పెట్టారు.

ఇంత వరకు 117 క్రొత్త మంచి నీటి బావులను తవ్వడం జరిగింది. సహకార రంగంలో ప్రవేశించిన గ్రామం నేడు ఈ సమితిలో ఒక్కటి లేదని చెప్పవచ్చు.

పన్ను చెల్లింపుదార్ల సంఘం

కాకినాడ, మార్చి 6

కాకినాడ మ్యునిసిపల్ పన్ను చెల్లింపుదార్ల సంఘం సభ్యులు, యీ నెల 2 స రామారావు పేట యీశ్వర పుస్తక భాండాగారంలో, సమావేశమై రివిజన్ పేరిట, దాదుణంగా, పన్నులను, పెంచటాన్ని, నిరశించారు. యీ సమావేశంలో, శ్రీ యుతులు మునుగంటి శ్రీ రామమూర్తి, మెట్ట వీరభద్రరావుగార్లు ప్రసంగిస్తూ, మ్యునిసిపల్ పరిపాలనా విధానాన్ని విమర్శించారు. తరువాత కొన్ని తీర్మానాలు, యీ సమావేశం ఆమోదించింది. యీ సమావేశానికి శ్రీ వి. రాజారావు అధ్యక్షత వహించారు. (స్వ. వి)

గజ్వేల్ నియోజకవర్గం సమస్య

హైదరాబాదు, ఏప్రిల్ 6

గజ్వేల్ నియోజక వర్గాన్ని రిజర్వు నియోజకవర్గంగా నిర్ణయించడాన్ని వ్యతిరేకించేందుకు అన్ని రాజకీయ పక్షాల సంయుక్త సమితి ఏర్పాటైంది ఈ నియోజకవర్గంలో హరిజనుల సంఖ్య 20 శాతం మాత్రమే ఉన్నదనీ, దీన్ని హరిజనులకు కేటాయించడం అన్యాయం అని వారి వాదం.

ఈ సమితికి శ్రీ కె సత్యనారాయణ రెడ్డి అధ్యక్షుడు ; శ్రీ టి. ఎల్లయ్య ఉపాధ్యక్షుడు; శ్రీ చంద్ర శ్రీవాత్సవ ప్రధాన కార్యదర్శి శ్రీ యుతులు యూసుఫ్ మహమ్మద్, సయ్యద్ అబ్దుల్ కరీం కార్యదర్శులు.

సూర్యాపేట పురపాలక సంఘ ఎన్నికలు

17 స్థానాలకు 43 మంది అభ్యర్థులు

నల్గొండ, ఏప్రిల్ 5

సూర్యాపేట పురపాలక సంఘ ఎన్నికలలో 17 సానాలకు 43 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు ఏప్రిల్ 26న ఎన్నికలు జరుగుతాయి

కమ్యూనిస్టులు, వారి అనుయాయులుకల పొరసంఘటన పక్షం 17 స్థానాలకు పోటీ చేస్తున్నది కాంగ్రెస్ అనుకూల వర్గాలు 17 స్థానాలకు పోటీ చేస్తున్నాయి.

ఒకటో వార్డునుంచి పోటీచేస్తున్న శ్రీ ధర్మ భిక్షం (యం. ఎల్.ఎ) పై రామకృష్ణరెడ్డిపై (కాంగ్రెస్) పోటీచేస్తున్నాడు 4 నియోజక వర్గాలలో ముక్కోణపోటీ ఉంటుంది. మిగిలిన నియోజక వర్గాలలో ముఖా ముఖి పోటీ ఉంటుంది.

పౌదుపువుద్యమంపై వక్తృత్వపోటీలు

తిరుపతి, ఏప్రిల్ 5

చిత్తూరు జిల్లా జాతీయపొదపు ఉద్యమ సంస్థ ఆధ్వర్యాన మార్చి 30 సాయంకాలం జిల్లా పరిషత్తు బహుళార్

ధరలు

హైదరాబాద్ ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్ - (4255)

100 కిలోగ్రాముల తూకంలో

గురువారం, 6-4-1961

సన్నబియ్యం కొ॥	62-00	66 00
సన్నబియ్యం పా॥	67-00	76-00
ముతక బి॥	53 00	54-00
అక్కుళ్ళు(కొ॥)	56 50	57-00
అక్కుళ్ళు (పా॥)	57 00	60 00
19 నెంబరు బి॥	56 00	57-00
నూటె బి	50-00	—
24 నెం బి॥	66 00	67 00
యస్.కె కె బి॥	62-00	65 00
కుసుమ బి॥	57 00	60-00
డి బి.	60-00	61-00
కె. 12 బి॥	60-00	61-00
తెల్ల జొన్నలు	38 00	39 00
చపో జొన్నలు	29 50	33 50
పచ్చ జొ॥	32 50	33 25
పసుపు	93 00	94-00
కందులు	40-00	42-00
ఎర్ర కందులు	37-00	37-50
పెసలు	52 00	56 00
మినుములు	51-00	56 00
పెసరగలు	41-75	44-75
ఉలవలు	34 00	35-00
బెల్లం	24 00	34 00
మిర్చి	100 00	140 00
చింతపండు	56 00	85 00
ఉలిగడ్డ	10 00	13 00
గోధుమ	55-00	61 00
ఎర్ర గోధుమ	52-00	55 00
మక్క గోధుమ	52 00	54 00
కుసుమలు	53 00	53 00
నువ్వులు	145-00	173 00
ఇలాబిపలుకు	84-00	88-00
,, పెద్దది	118-00	120-00
అముదాలు	65 00	66 25
పత్తిగింజలు	36 00	38-00
నూనె 10 కి.గ్రా	21-50	21-62
పెద కందిపప్పు	56-00	56 50
చిన్నకందిపప్పు	51 00	52-00
మినప పప్పు	73 00	74-00
పెసరపప్పు	74 00	75 00
పెనగ పప్పు	53 00	54-00
శిరిశెనగపప్పు	46 00	49 00
లంకపప్పు	39 00	40 00
ధనియాలు	74 00	103-00

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి బంగారం నగలవర్తకులు

సిద్ధంబర్ బజార్

(ఫోన్ : 5260)

తేజావు బంగారం	139-25
కిసాన్ మార్కు బిళ్ళ	1395 50
వెండి వంద తులాలకు	283-00
,, తు 1 కి	2.37
సవరను	93 00

బొంబాయి మార్కెట్టు

బొంబాయి, ఏప్రిల్ 6

వెండి (రెడి)	200 85
వాయిదా	198 60
బంగారం (రెడి)	118 95
వాయిదా	119 45
సావరిన్	94-00

(ప్రతి రెడీ (క్వింటల్ ధర)

బెంగాల్ దేశీరు	229 00	263 00
ధోలేరా	213-00	219 00
జరిల్లా	229 00	256 59
విజయాబోంబే	259-00	293-00
విదేశీ		
కార్నాక్	1175	2125-00

త్వరలో వస్తోంది!

ప్రసాద్ ప్రొడక్షన్స్ వారి

ససురాల్

రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్.

దర్శకత్వం టి. ప్రకాశరావు — సంగీతం శంకర్ జైకిషన్

మీ అభిమాన థియేటర్లలో నిరీక్షించండి!

— ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్ —

కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మెలపై నిషేధం

నెలాఖరులోగా సంఘ నాయకులతో కార్మిక మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఈనెలాఖరులో కేంద్ర మంత్రి శ్రీ జి. యల్. నందా కేంద్ర ప్రభుత్వోద్యోగ ప్రతినిధులతో సమాలోచనలు జరుపుతారు. ప్రభుత్వోద్యోగుల సమ్మెలను నిషేధించటం, బ్రిటిష్ విట్లీ కౌన్సిల్స్ పద్ధతిపై మధ్య వర్తిత్వ సంఘాల నియామకం విషయాలపై చర్చలు జరుగుతాయి.

పార్లమెంటులో ప్రభుత్వం యీ సమస్యపై శాసనాన్ని ప్రవేశపెట్టబోయేముందు ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యమైన రీతిలో ఒక పథకాన్ని తయారుచేసే ఉద్దేశంతో యీ చర్చలు జరుగుతాయి దాదాపు వారం పదిరోజులు యీ చర్చలు జరుగవచ్చు

మే 8తో పార్లమెంటు ఉభయ సభలు వాయిదాపడతాయి కాబట్టి బిలు ముసాయిదాలు తయారయినా, యీ సమావేశంలో వాటిని ప్రవేశపెట్టడం సాధ్యం కాకపోవచ్చు

ఆగస్టు - సెప్టెంబరు పార్లమెంటు సమావేశంలో యీ బిల్లును ప్రవేశపెట్టడం సాధ్యంకాకపోనచ్చు. ఈ సాధ సాధ్యాలన్నీ కార్మికమంత్రికి కేంద్ర సిబ్బంది సంఘనాయకులకు మధ్య జరిగే సంప్రతింపులపై ఆధారపడి ఉంటాయి

ఈ సంప్రతింపులు ఫలిస్తే, రాబోయే పార్లమెంటు సమావేశంలోనే యీ బిల్లును ప్రతిపాదించవచ్చు లేకపోతే ఎన్నికలు అయిపోయిన తరువాత ఏర్పడే కొత్త పార్లమెంటులోనే యీ బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతుంది.

నెహ్రూచే అంకలేశ్వర్ గనుల సందర్శన

హోజాజ్, ఏప్రిల్ 6

ప్రధానినెహ్రూ నిన్న అంకలేశ్వర్ నూనెగనులను సందర్శించి ఒక గంటసేపు ఆ ప్రాంతాలతో గడిపారు

ఇక్కడపనిచేస్తున్న భారత రష్యా సిబ్బంది, వారికుటుంబాలలో నహా నెహ్రూకు స్వాగతమిచ్చారు.

అమెరికాపట్ల మరో సుహృద్భావ చర్య

రష్యాచే యు-2 విమానం సంఘటనపై ఫిర్యాదు ఉపసంహరణ

న్యూయార్క్, ఏప్రిల్ 6

గత సంవత్సరం జరిగిన యు 2 విమాన సంఘటనను పురస్కరించుకొని, అమెరికాపై దురాక్రమణ నేరం మోపుతూ ఈ సంఘటనపై చర్చ జరపాలని తాముచేసిన ఫిర్యాదును ఉపసంహరించుకుంటున్నట్టు రష్యా ప్రతినిధి జోరిన్ నేడు ప్రకటించారు టిబెట్, హంగేరీసమస్యలపై చర్చలు జరపడంవల్ల ప్రపంచంలో ఉద్రిక్తతలు సడలడం మందగించడమేకాక, జనరల్ అసెంబ్లీ మామూలు వ్యవహారాలకు కూడా విఘాతం కలుగుతుందని ఆయన వివరించారు

భారతదేశం నుంచి ఫ్రాన్సు దిగుమతులు

20 రకాల వస్తువులకు ప్రత్యేక కోటాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

భారతదేశం నుంచి ఫ్రాన్సు దిగుమతి చేసుకొనే 20 రకాల వస్తువులగుర్తించి ప్రభుత్వం ప్రత్యేక కోటాలు ప్రకటించింది. ఈ దిగుమతి వస్తువుల మొత్తం విలువ సుమారు 2 కోట్లు ఉంటుంది 1961 లో యీ కోటాలను ఎగుమతి చేస్తారు.

దంతపు వస్తువులు, నగలు ఉన్నికంబళ్ళు, అటవస్తువులు, కాశ్మీరు కంబళ్లు నూలు వస్తువులు శాలువలు, చీరలు మొదలైన వాటిని దిగుమతి చేసుకొంటారు.

పండ్లు, పండ్లరసం, 1500 కుట్టు యంత్రాలు వగైరాలు కూడా దిగుమతి చేసుకొంటారు.

Printed by K. R. Pattabhiram, B.A. at the "Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad and published by K. R. Nandagopal, L.M.E.E. for the Proprietors. Editor: P. Nageshwara Rao.

మద్రాసు హైకోర్టులో రాజాజీ రిట్ దరఖాస్తు

డివిజన్ బెంచి విచారణ

మద్రాసు, ఏప్రిల్ 6

తనపై పురపాలకసంఘం వృత్తిపన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ స్వతంత్ర పార్టీ నాయకుడు రాజాజీ దాఖలుచేసిన రిట్ దరఖాస్తును హైకోర్టు డివిజన్ బెంచి విచారించాలని ఈ దరఖాస్తుపై వాదాలను విన్న జస్టిస్ రామకృష్ణన్ నిర్ణయించారు మాజీ గవర్నర్ జనరల్‌గా రాజాజీకి వస్తున్న 15 వేల పెన్షన్ పై కార్పొరేషన్ అధికారులు 150 రూపాయల పన్ను విధించగా దానిపై రాజాజీ ఈ రిట్ దరఖాస్తు దాఖలు చేశారు.

శ్రీ కె. సి. రెడ్డి నూతన పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

శ్రీ కె సి రెడ్డి నేడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వద్దనుంచి వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖపై అధిపత్యం స్వీకరించారు. శ్రీ లాల్ బాహదూర్ శాస్త్రి, ఆశాఖలోని ఉన్నత అధికారులందరకు పరిచయం చేశారు.

అంతర్జాతీయ న్యాయస్థానం అధ్యక్ష పదవి

పోలండ్ న్యాయమూర్తి నియామకం

దిహేగ్, ఏప్రిల్ 6

అంతర్జాతీయ న్యాయస్థానం అధ్యక్షుడుగా పోలండ్ జడ్జి బోదన్‌పనియ రిస్కీ నేడిక్కడ ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడుగా పోలండ్ న్యాయమూర్తి రికార్డో జె అల్వారో ఎన్నికైనారు.

14 దేశాల తీర్మానం

(1వ పేజీ తరువాయి)

హామర్షెల్డు ప్రసంగించింతర్వాత వెంటనే కృష్ణమీనన్ ప్రసంగించారు

గత సెప్టెంబరు సమావేశాల్లో హామర్షెల్డును పదవినుండి తొలగించాలని రష్యా పట్టుబట్టింది. ఈ విషయంలో భారతదేశ సహాయాన్ని రష్యా ఈమధ్య అర్థించింది అయితే భారతప్రధాని నెహ్రూ రష్యాను నిరుత్సాహపరిచారు.

నిన్న కృష్ణమీనన్ తమ ప్రసంగంలో కాంగోలో సమితికార్యకలాపాలను నిర్వహిస్తున్న వారిలో మా దేశస్థుడు కూడా ఉన్నాడు అని పేర్కొంటూ శ్రీ రాజేశ్వరదయాళ్ సేవలను ప్రస్తావించాడు. ఆయన పట్ల కూడా అనేక విమర్శలు వచ్చాయి.

కాంగో సమస్యలో ప్రధానాంశం విదేశీ జోక్యం బెల్జియం సామ్రాజ్యవాదుల బలం ఇదివరకన్నా ఇప్పుడు కాంగోలో బాగా పెరిగింది. బెల్జియనులతో బాటు, తమ తమ దేశాల్లో అనేక రాక్షస కృత్యాలకు పేరుగాంచిన ఆఫ్రికా, రొడేషియా పౌరులు కూడా కాంగోకు చేరుతున్నారని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

కాంగోలో పర్యటించిన సమితి సామరస్య సంఘం వారి నివేదికను ప్రస్తావిస్తూ శ్రీ కృష్ణమీనన్ సామరస్య సంఘం వారికి సాక్ష్యం ఇచ్చిన వివిధ వర్గాలకు చెందిన కాంగోనాయకులు, తమదేశంలో విదేశీ జోక్యాన్ని తొలగించవలసిందిగా కోరిన సంగతిని సభ్యులు పరిశీలించాలన్నారు. సమితి సేనలు విదేశ బలాలు ఎలాగూ కావు పోతే సమితి సిబ్బందికాని విదేశీ బలాలన్నింటినీ కాంగో నుండి తొలగించడమే ప్రస్తుత కాంగో సమస్యలో ప్రధానఘట్టం.

మీనన్ తమప్రసంగంలో కాంగో తొలిప్రధాని లుముంబా హత్యను, ఆయన అనుయాయుల రాజకీయ హత్యలను కూడా ప్రస్తావించి, నవజాతి చరిత్రలో శాంతిని రక్తసిక్తం చేసిన అత్యంత దారుణ సంఘటనలుగా వాటిని పేర్కొన్నారు.

కాంగోకు పంపిన భారతసేనలను కొన్ని అమెరికా పత్రికలు చాలా తప్పుడుగా చిత్రించాయని, సమితి ఆజ్ఞలకు లోబడి సమితి కార్యకలాపాలను నిర్వహించడానికే కాని మరొకందుకు భారతసేనలు రాలేదని శ్రీ మీనన్ స్పష్టంచేశారు.

కొన్ని పత్రికల సంపాదకీయాలను కూడా ఆయన సమావేశంలో చదివి వినిపిస్తూ వారి ధోరణిని తీవ్రంగా ఖండించారు.

కేరళ సంకీర్ణ మంత్రివర్గ భద్రతకు భంగం లేదు

కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు అగ్రనాయకుల పక్షాన శ్రీ అశోక్ మెహతా ప్రకటన

న్యూఢిల్లి, ఏప్రిల్ 5

కేరళలో శ్రీ పట్టంతాను పిళ్ళై నాయంత్వాన ఏర్పడిన సంకీర్ణ మంత్రివర్గం రద్దుకావాలనే ఆలోచన కాంగ్రెసు పక్షానికి ప్రజాసోషలిస్టు పక్షానికి చెందిన అగ్ర నాయకులకు లేదనీ, అసలు ఆ విషయమై వేరు ఆలోచనగాని, ఆ విషయాన్ని పునఃపరిశీలించాలనే ఆలోచనగాని ఢిల్లీలో నాయకులకు లేనే లేదనీ శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ ప్రకటించారు

నిత్య వ్యవహారాలలో సాధారణయిబ్బందులు తప్ప కేరళ సంకీర్ణ మంత్రివర్గంలో ఎలాంటి సంక్షోభములేదని వారన్నారు

కేరళ సంకీర్ణ మంత్రివర్గ సంక్షోభం' అంటూ పత్రికలలో వస్తూన్న వార్తలను ప్రస్తావించి, ఆ సంక్షోభం కేరళలోగాని, కేరళ పత్రికలలోగానీ గాక, కేరళ వెలుపలి దక్షిణాది ఆంగ్ల పత్రికలలోనే కనిపిస్తున్నదన్నారు

మీరు కేరళ వెళుతున్నారా? అన్న విలేఖరుల ప్రశ్నకు 'లేదు' అని జవాబు చెబుతూ కేరళ ముఖ్యమంత్రియే త్వరలో ఢిల్లీకి రానున్నారన్నారు.

ఆల్జీరియా సమస్య

ఎవియన్‌లో చర్చలు ప్రారంభంకావనిఫ్రాన్సుప్రకటన

పారిస్, ఏప్రిల్ 6

లోగడ ప్రకటించినట్టు ఆల్జీరియా సమస్యపై ఎవియన్ నగరంలో చర్చలు ప్రారంభం కావని ఫ్రాన్సు నేడు ప్రకటించింది. ఈ చర్చలు ప్రారంభంకాకపోవడానికి ఆల్జీరియా జాతీయ విమోచన సమితిదే బాధ్యత అని ఫ్రాన్సు ఆరోపించింది.

మత సమైక్యత ప్రాధాన్యం

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ఉద్బోధ

ఆగ్రా, ఏప్రిల్ 6

కీర్తిశేషుడు పండిట్ మోతీలాల్ నెహ్రూవంటి ప్రముఖులు ప్రాధాన్యత ఇచ్చిన మత సమైక్యతవంటి లక్షణాలకు ప్రాధాన్యం మివ్వాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ నేడిక్కడ ఉద్బోధించారు

పండిత్ మోతీలాల్ నెహ్రూ జన్మస్థలమైనఆగ్రాలో మోతీలాల్ నెహ్రూ శత జయంత్యుత్సవాలకు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

కీర్తిశేషుడు మోతీలాల్ నెహ్రూ ప్రముఖ కార్యదక్షుడు, పార్లమెంటరీ చేతన్మాత్రమే కాక మత సమైక్యతను జీర్ణింపజేసుకున్న వ్యక్తియని ఉపరాష్ట్రపతి వివరించారు.

మత విద్వేషాల ఫలితంగా గతంలో మనం ఎంతో నష్టపోయినా ఇప్పటికీ గుణపాఠం నేర్చుకొనలేదనీ, మత తత్వం ఇంకా మనలో తిష్టవేసుకొనే ఉన్నదనీ ఆయన వివరించారు. కీర్తిశేషుడు మోతీలాల్ పెద్ద సంస్కర్తయనీ. మతోద్యోగాలు అసలు మత లక్ష్యాలకే భంగకరమన్నదే ఆయన అభిప్రాయమనీ డాక్టర్ రాధాకృష్ణ వివరించారు మోతీలాల్ వ్యక్తిత్వంలోని విశిష్ట లక్షణాలను ఆయన వర్ణించి ఆ లక్షణాలను అలవరచుకొనడానికి కృషి చెయ్యటం నేటి పౌరుల ధర్మమని డాక్టర్ రాధాకృష్ణ సలహానిచ్చారు.

ఒరిస్సా మధ్యాంతర ఎన్నికలు

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పి. యస్. పి. గణతంత్ర పరిషత్, స్వతంత్రపార్టీల ఒడంబడిక

కలకత్తా, ఏప్రిల్ 6

ఒరిస్సాలో జరుగబోయే మధ్యాంతర ఎన్నికలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజాసోషలిస్టుపార్టీ, గణతంత్రపరిషత్, స్వతంత్ర పార్టీలమధ్య ఏకాభిప్రాయం కుదరి, వీరొక ఒడంబడిక చేసుకోటానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

రెండు రోజులపాటు వీరు సంప్రదింపులు జరిపి నిన్న రాత్రి ఒక ఒడంబడికకు రాగలిగారు ఏ పార్టీ ఎంతమంది అభ్యర్థులను నిలబెట్టాలి అనేవిషయాన్ని తరువాత చర్చిస్తారు

గణతంత్ర పరిషత్తు స్వతంత్ర పార్టీలో విలీనంకానున్నదనే వదంతులను ఉభయపక్షాల నాయకులు ఖండించారు. ఈ విలీనంవల్ల ఎవరికి ప్రయోజనం కలుగదన్నారు. కాంగ్రెస్‌ను ఓడించటమే వారి ఉద్దేశమని, ఇందుకోసం వారు ఒడంబడిక కుదుర్చుకొంటున్నామనీ అన్నారు.

ఇదిలా ఉండగా, ప్రస్తుతం ఇక్కడే వున్న హరెకృష్ణ మెహతాబ్ డాక్టర్ బి. సి. రాయ్‌తోను, శ్రీ అతుల్యఘోష్‌తోను రాబోయే ఎన్నికలనుగురించి సంప్రతించారు. కాంగ్రెస్ పక్షాన ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహించమని వారు మెహతాబ్‌ను కోరారు. కాని మెహతాబు ఇంకా ఏ నిర్ణయానికి రాలేదు.

ఏప్రిల్ 14 న శ్రీ సంజీవరెడ్డి కటక్ వెళ్ళుతున్నారు. ఎ ఐ. సి. సి. పరిశీలకులుగా అతుల్య ఘోష్, గురుముఖ్ సింగ్ కూడా వెళ్లుతున్నారు. అప్పుడు ఇంకా చర్చలు కొనసాగుతాయి.

కాంగ్రెసు సన్నాహాలు

రాయపూర్ ఏప్రిల్ 6

ఒరిస్సా రాష్ట్రంలో జరిగే మధ్యాంతర ఎన్నికల ప్రచార కార్యక్రమం కాంగ్రెసుపార్టీ త్వరలో ప్రారంభించబోతున్నది. మధ్యప్రదేశ సరిహద్దుల్లో ఉన్న మూడు జిల్లాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని రూపొందించడానికి ఈనెల 16న ఒరిస్సా మధ్య ప్రదేశ్ రాష్ట్రాల ప్రముఖ కాంగ్రెసు నాయకులు ఇక్కడ సమావేశం కానున్నారు.

కమ్యూనిస్టు సభలకు రష్యా ప్రతినిధి వర్గం

హైదరాబాద్, ఏప్రిల్ 6

విజయవాడలో జరుగనున్న అఖిల భారత కమ్యూనిస్టుపార్టీ సమావేశంలో పాల్గొనేందుకు, శ్రీ సర్లోవ్ నాయకత్వాన, 5 మంది గల రష్యా బృందంఒకటి ఢిల్లీనుండివిమానంలో నేడిక్కడికి వచ్చారు.

వీరికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు డాక్టర్ రాజ్‌బహదూర్ గౌర్, శ్రీ కె. ఎల్. మహేంద్ర, శ్రీ రావి నారాయణరెడ్డి మొదలగు వారు బేగంపేట విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు.

శ్రీ సర్లోవ్ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, విజయవాడ సమావేశంలో తన కవకాశ మిచ్చినట్లైతే కమ్యూనిస్టు సిద్ధాంతాలను గురించి ప్రసంగించ గలనన్నారు.

భారత చైనా సరిహద్దు సమస్యలపై పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఈ రెండు దేశాలలోను రష్యా ప్రగాఢ మైత్రితో ఉన్నదని శాంతి సౌమనస్య భావాలతో సరిహద్దు సమస్యలు పరిష్కారం కాగలవని తానాశిస్తున్నానని ఆయన అన్నారు

భారత కమ్యూనిస్టు పార్టీలోని విభేదాలను గురించి తన అభిప్రాయాన్ని తెలుపటానికి ఆయన నిరాకరించారు.

గ్వాలియర్, ఏప్రిల్ 5

ఏప్రిల్ 30 తేదిన శివపురిలో ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం జరుపవలసిన అఖిల భారత సహకార సమ్మేళన అక్టోబర్ నెలకు వాయిదా పడింది.

హైదరాబాద్ పురవాసులకు మహదవకాశం :

మ్యూజికల్ నైట్!

హిందీ చలనచిత్ర రంగపు ప్రఖ్యాత నేపథ్యగాయిని గాయకులు పాల్గొంటున్నారు.

ముఖేశ్ మహేంద్రకపూర్ కమలాశిష్టా

(మధురగాయకుడు) (గంభీరకంఠం) (మియాబీబీరాజీ ఖ్యాతి)

జానీ విస్కీ — (హాస్యనట చక్రవర్తి)

విపిన్‌రేశమియా — (సంగీత దర్శకుడు) వారి వాద్యబృందం

చలనచిత్ర పరిశ్రమలో గణనీయులైన తబలా, ఢోలక్ వాద్యగాండు

నిజామ్‌కాలేజ్ గ్రౌండ్. హైదరాబాద్

ఏప్రిల్, 8వ తేదీ, 9వ తేదీలలో రాత్రి 9 గంటలకు

రేట్లు : రు. 15, 10, 5, 3, 2.

రు 3/-కు స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లు గలవు.

టిక్కెట్లు దొరుకు చోట్లు:

* నిజాంకాలేజ్ గ్రౌండ్స్
* క్వాలిటి సికిందరాబాద్
* బృందావన్, హైదరాబాద్

నేడే విడుదల!

ధుర సంగీతంతో మిళితమైన మహోజ్వల ప్రణయ గాథ....

శరద్ ప్రొడక్షన్స్‌వారి

★ సారంగా ★

సంగీతం: సర్దార్‌మలిక్

నటీనటులు. సుదేశ్‌కుమార్, జయశ్రీ, గడ్‌కర్. నీలోఫర్, బి. ఎం. వ్యాస్.

రాయల్ ★ మనోహర్

హైదరాబాద్ — సికిందరాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

— రాజశ్రీ రిలీజ్ —



సాగర్ - హైదరాబాద్ అలంకార్ - సికిందరాబాద్ రామా - వరంగల్

3 ఆటలు: 2-30, 6-00, 9-30